దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేస్తున్న కేసీఆర్

- ఎమ్మెల్యే సీతక్క, రోహిన్ రెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ముఖ్యమంత్రి కేసీఆర్ దశాబ్ది ఉత్సవాల పేరిట మరోసారి దగా చేస్తున్నారని ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి అన్నారు. దీనిని దశాబ్ది ఉత్సవాలు కాదు శతాబ్ది మోసాల కింద మేము పరిగణిస్తున్నమనీ ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నా రు. బంజరాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్‌అరెస్ట్ చేయడంతో ఆయనను పరామ ర్శించడానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క అక్కడికి చేరుకొని పోలీసులకు లిఖితపూర్వకమైన ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్ర మంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ హైదరాబాద్

1

శుక్రవారం 23 జూన్ 2023

ఎన్ఐఎన్ సైంటిస్టు డా.సుబ్బారావుకు జీఎస్‌పి అవార్డు



నవతెలంగాణ-ఓయూ

తార్నాకలోని జాతీయ పోషకాహార సంస్థకు చెందిన సైంటిస్టు డా.సుబ్బారావు ఎం.గవరవరపులకు గుజరాత్ సైన్స్ అకాడమీ అవార్డు వరించింది. శాస్త్ర, పరిశోధన రంగంపై అవగాహన కల్పించడం, సైన్స్ కమ్యూనికేషన్ లో డా. సుబ్బా రావు అం దించిన సేవలకు గాను ఈ అంతర్జాతీయ స్థాయి అవార్డు దక్కింది. ప్రొ. బీమ్లా బూటి స్మారకార్థం బూటీ ఫౌండేషన్-జీఎస్‌ఏ ఏటా అంతర్జాతీయ స్థాయిలో పరిశో ధకులను ఎంపికలను ఎంపిక చేసి, ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వైద్యం, పోషకాహారం, ఆహార భద్రత వంటి విభాగాల్లో ఇప్పటి వరకు 80 పబ్లికేషన్స్, 10 బుక్ చాప్టర్లతో సైన్స్ కమ్యూనికేషన్‌లో కీలకంగా వ్యవహరిం చగా, మరెన్నో ఫుడ్ సేఫ్టీ, న్యూట్రిషన్ వంటి అంశాలపై అవగాహన కల్పించే ఎన్నో షార్ట్ ఫిలిం లను రూపొందించారు. డా. సుబ్బారావు సేవలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. సైంటిస్టలు,ఉద్యోగులు సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అరులైన పేదవాళ్లందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

• సీపీఎం(ఎం) నగర నాయకులు మల్లేష్

నవతెలంగాణ-మెహిదీపట్నం

ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న అర్హులైన పేదవాళ్లందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలంటూ సీపీఐ(ఎం) తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాంపల్లి నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో ఆసీఫ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నగర నాయకులు మల్లేష్ మా ట్లా డుతూ ఆసిఫ్ నగర్ మండల పరిధి లోని అంబేద్కర్ నగర్, జాన్సన్ టెంపుల్, బుడగజంగంబస్తీ , భోజగుట్ట శివాజీ నగర్,శ్రీరామ్ నగర్ తదితర బస్తీలలో పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో అనేక సం వత్సరాల నుండి నివాసం ఉంటున్నారని, వీరందరూ జీవో 58 ప్రకారం తమ ఇండ్ల స్థలాల రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసు కున్నారని తెలిపారు. అధికారులు వెంటనే పరిశీలించి వారికి ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అనేక సంవత్సరాలు నుండి సీపీఐ(ఎం) పార్టీ పోరాడుతుందని ఆయన గుర్తు చేశారు. ఎన్‌పీ ఆర్ డి నగర కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లా డుతూ పేద ప్రజలు నివాసముంటున్న ప్రభుత్వ భూములపై కొంతమంది భూకబ్జాదారులు కన్ను వేసి అనేక రకాల తప్పుడు కేసులు కోర్టులో వేశారని దాంతో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు కేసులు ఉన్నాయనే వంకతో ఇండ్ల పట్టాలు ఇవ్వకుండా పేద ప్రజలను మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని లేకపోతే ప్రజలు వారికి బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయ కు లు శంకర్, యాదయ్య వెంకటస్వామి, రషీద్ సిపిఐఎం కార్యక ర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





అర్హులైన అందరికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

• సీపీఐ(ఎం) నగర నాయకులు ఎం మహేందర్

నవతెలంగాణ-అంబర్‌పేట:

జీవో 58 కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఎం నగర నాయకులు ఏం మహేందర్ రా ష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అం బర్‌పేట మండల కార్యాలయం ముందు తెలంగాణ ప్రజా సం ఘాల పోరాట వేదిక నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించి ఎమ్మార్వో సీహెచ్ లలితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ అంబర్ పేట మండల పరిధిలో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్న పేద ప్రజలందరికి జీఓ 58 కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ రెగ్యులరైజ్ చేసి ఇండ్ల పటా లు ఇవ్వాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక (సీఐటీయు, ఐద్వా, డీవైఎఫ్ఐ ,కేవీపీపీఎస్) డిమాండ్ చేస్తుంది. జాగలో నివాసం ఉన్న వారు ఆధారాలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని జీవోలో పేర్కొన్నారు. ఇండ్ల స్థలాల కోసం హైదరాబాద్ నగరంలో వేలాది మంది దరఖాస్తు చేస్తున్నారు. ప్రభుత్వం దరఖాస్తులు వెంటనే పరిశీలన చేసి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములపై భూకబ్జా దారుల కన్ను వేసి అనేక రకాలుగా కేసులు వేశారు. ప్రభుత్వాలు కోర్టు కేసులు అడ్డం పెట్టుకొని పట్టాలు ఇవ్వ కుండా పేద ప్రజలను మోసం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వాలు స్పందించి దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇండ్ల పట్టాలి ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ దరఖాస్తుల పరిశీలన చేసి అర్హులైన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో, సిఐటియు నగర నాయకులు ఆర్ .వాణి, కె. అజయ్, సిఐటియు అంబర్పేట జోన్ కన్వీనర్ జి.రాములు, కెవిపిఎస్ నగర కార్యదర్శి బి.సుబ్బారావు, ఐద్వా జోన్ కన్వీనర్ షభాన బేగం జోన్ కన్వీనర్‌శ్రీనివాస్ నాయకులు మల్లికార్జున్, ఉపేంద్ర, లలిత, ఈర్య కొండబాబు పాల్గొన్నారు.

'ప్రయివేటు పాఠశాలల్లో బుక్స్, యూనిఫాం దందాను అరికట్టాలి

• పీడీఎస్‌యూ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా పుస్తకాలు, యూనిఫాంల పేరుతో పేరెంట్స్ నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసు కోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.అనిల్ హైదరాబాద్ డీఈఓ రోహిణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో అడ్డు, అదుపు లేకుండా ట్యూషన్ ఫీజులు పెంచడమే కాకుండా పుస్తకాలు, యూ నిఫామ్ పేరుతో తల్లితండ్రుల నుంచి వేలాది రూపాయలు దండుకుంటున్నారని ఆరోపిం చారు. విద్యా శాఖ అధికా రులు పర్యవేక్షణ లోపించడం వల్లనే ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలకు అడ్డు, అదుపు లేకుండా పో యిందని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు త్వరతగతిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు కార్పొరేట్ పాఠ శాలల యజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకో వాలని, లేకపోతే డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. పీడీఎస్‌యూ నాయకులు నవీన్, సాయిప్రసాద్, అభిరామ్, రామ్ రెడ్డి, ప్రవీణ్, పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది: ఎమ్మెల్యే



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడి అమరులైన తెలం గాణ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిదని, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. గురువారం రాంనగర్ చౌరస్తాలో అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమ కారులకు సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లా డుతూ తొలి, మలి దశ తెలంగాణ ఉద్య మంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పిం చేందుకు అమరుల స్మారక చిహ్నాన్ని హుస్సేన్ సాగర్ తీరం లో 12 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించడం తెలంగాణ జాతికి గర్వకారణమన్నారు. అనం తరం దాదాపు 100 మంది తెలంగాణ ఉద్యమకారులను ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పవన్ కుమార్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ నరేష్, బి ఆర్ ఎస్ యువజన విభాగం నగర నాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షులు రావుల పాటి మోజెస్ ,వై శ్రీనివాసరావు, రాకేష్ కుమార్, నర్సింగ్ ప్రసాద్, కొండా శ్రీధర్ రెడ్డి, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ ముచ్చుకుర్తి ప్రభాకర్, సీనియర్ నాయకులు శివ ముదిరాజ్ ,గౌరీ శంకర ఆలయ చైర్మన్ శ్రీధర్ చారి పాల్గొన్నారు.

రాష్ట్రం ఆవిర్భావం ఎందరో అమరవీరుల స్వప్నం

• మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

• జీహెచ్ఎంసీ జనరల్ బాడీ సమావేశంలో తెలంగాణ అమరవీరులకు నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ జనరల్ బాడీ సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన అమరవీరులకు నివాళులర్పి ంచారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల చివరి రోజు గురువారం నగర మేయర్, కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకు ంటూ రెండు (మిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పి ంచారు. నగర మేయర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం ఎందరో అమరవీరుల స్వప్నం, ప్రజల చిరకాల కోరిక అన్నారు. తెలంగాణ రాష్ట్ర స్వప్నం నెరవేరడం కోసం 60 సంవత్సరాలుగా ఈ నేలపై పుట్టిన బిడ్డలు అనేక పో రాటాలు చేశారని తెలిపారు. మొదటి సారి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం 1942 నుండి 1948 వరకు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, పండుగ సాయన్న, హ రిజన ముత్తమ్మ, బండి యాదగిరి, షేక్ బందగి, సోయబ్ ఉల్లా ఖాన్ లాంటి ఎందరో వీరులు ఈ నెల కోసం ప్రాణా లు అర్పించారని గుర్తు చేశారు. మళ్లీ 1969లో మొదలైన తెలంగాణ మలిదశ పోరాటం జరిగిందన్నారు. తొలిదశ ఉద్యమంలో తొలి అమరుడు 17 సంవత్సరాల శంకర్ అనే విద్యార్థి ప్రాణం త్యాగంతో ఉద్యమం ఎగసిపడి 369 విద్యార్థులు, యువకులు ప్రాణత్యాగం చేసినా రాష్ట్ర స్వప్నం నెరవేరలేదన్నారు. 2009 నవంబర్ 29న నాటి ఉద్యమ నాయకుడు నేటి కేసీఆర్ ఆమరణ నిరా హార దీక్ష తో మలిదశ తెలంగాణ ఉద్యమం ఊపిరి పోసుకుందన్నారు. ప్రజా ఉద్యమ త్యాగాల ఫలితంగా కేసీఆర్ నాయ కత్వంలో తెలంగాణ సాధించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర స్వప్నం కోసం మలిదశలో ప్రాణాలర్పించిన తొలి అమరు డు శ్రీకాంతాచారి అన్నారు. తెలంగాణ ప్రగతి కాంతులతో మీ త్యాగమే ప్రతిఫలిస్తున్నది..అమరులారా మీకుజోహార్లు అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్, ఈ.వీ.డీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ ప్రియాంక అలా, జోనల్ కమిషనర్లు మమత, శ్రీవాస్, పంకజ, శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య, సీసీపీ దేవేందర్ రెడ్డి వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

మానవసేవయే మాధవసేవ

• ఆర్ఆర్ గ్రూప్ చైర్మెన్ డాక్టర్ రత్నరాజు

నవతెలంగాణ-మెహిదీపట్నం



మానవసేవయే మాధవసేవ అని ఆర్ఆర్ గ్రూప్ చైర్మెన్, ఆశ్ర ఫౌండేషన్ అంతర్జాతీయ అధ్యక్షు లు డాక్టర్ రత్నరాజు అభిప్రాయ పడ్డారు. తన జన్మదిన సందర్భంగా లక్డీకపూల్ నీలోఫర్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న వేణుగోపాలస్వామి ఆలయంలో 1500 మందికి ఆయన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆ యన మాట్లాడుతూ తాను నెల కొల్పిన ఆర్ఆర్ ట్రస్టుతో ఆంధ్ర ప్రదేశ్, తెలం గాణలోని పేదలకు వస్త్రదానం, అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరులకు సాయం చేయడం అనే గుణాన్ని అలవర్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎం.ఎం శ్రీలేఖ మాట్లాడుతూ రత్నరాజు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేప ట్టారని ప్రశంసించారు. ఆశ్రఫౌండేషన్ అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది హబీబ్ అలీ,కో-ఫౌండర్ లాజరస్,అంతర్జాతీయ ఈవెంట్ డైరెక్టర్ వీరమామ తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆకాంక్షలను నెరేవేరుస్తున్న సీఎం కేసీఆర్ : ఎడ్ల సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట



తెలంగాణ రాష్ట్ర అవతర ణ దశాబ్ది ఉత్సవాలలో భాగం గా అమరుల సంస్మరణ దినో త్సవం సందర్భంగా అమరవీ రుల స్మారక స్థూపం వద్ద బీఆర్‌ఎస్ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి నివాళు లర్పించారు. ఆయనతో పాటు నాయకులు గండి రమేష్ మాజీ కార్పొరేటర్ పులి జగన్ యువ నాయకులు నాగేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ హైదరాబాద్ నడి ఒడ్డున హుస్సేన్ సాగర్ తీరంలో నిర్మించిన అమరుల స్మారక చిహ్నంను సీఎం కేసీఆర్ ప్రారంభోత్సవం చేస్తున్నారన్నారు. సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో పాలన పగ్గాలు అందుకున్న ఉద్యమనేత సీఎం కేసీఆర్ అమరవీరుల కుటుంబాలకు అడుగడుగునా అండగా నిలుస్తూ ఆసరా అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు డాక్టర్ సులోచన, దేవి రెడ్డి విజితా రెడ్డి, జీవన్ గౌడ్,మాధవ రెడ్డి, బీవి రమణ,కోట్ల రాము,జనార్దన్, చందర్ చారి, జెడి రాహుల్, దిలీప్ నేత,బాబా గౌస్ పాషా,శంకర్ గంగపుత్ర,రాజుగౌడ్, భగవాన్ దాస్ ప్రకాష్ రెడ్డి,దేవానంద్ పాల్గొన్నారు.

వీరులారా వందనం.. మీ త్యాగాలను మరువం

• గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

నేడు తెలంగాణ అమరుల సంస్మరణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పోరాటంలో అమరుడైన కీ. శే. మోతె రాంరెడ్డి చిత్రపటానికి తార్నాక ప్రధాన కూడలి వద్ద బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ముగింపు రోజు అమ రుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసి ప్రాణ త్యా గాలు చేసిన అమరులను స్మరిస్తూ, వారు తెలంగాణ కోసం చేసిన త్యాగాలను మరువనివి అని తెలిపారు. రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగాలు చేసిన ప్రతి ఒక్క కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ అండదండలు ఎప్పుడు ఉంటాయని, అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2013 లో మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ వీరుడు అమరుడు మోతే రామ్‌రెడ్డిని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలి



• వక్ఫ్ ఆస్తులను రక్షించి, వక్ఫ్ బోర్డుకు న్యాయ అధికారాలు కల్పించండి

• సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా డిమాండ్..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వక్ఫ్ మాఫియా కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్యాక్రాంతమౌతున్న వేల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను రక్షించి, వక్ఫ్ బోర్డు కు కమిషనరేట్ ఏర్పాటు చేసి న్యాయ అధికారాలు కల్పించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, అఖిల భారత తంజీమ్ ఏ ఇన్సాఫ్ జాతీయ అధ్యక్షులు, మాజీ ఎం పీ సయ్యిద్ అజీజ్ పాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసా రు. హైదరాబాద్, గన్ ఫౌండ్రి, మీడియా ప్లస్ సమావేశం మందిరంలో గురువారం " వక్ఫ్ ఆస్తులను రక్షించి, వక్ఫ్ బోర్డు కు న్యాయ అధికారాలు కల్పించాలని కోరుతూ అఖిల భారత ముస్లిం మైనారిటీ సంస్థ, అఖిల భారత తంజీమ్ ఏ ఇన్సాఫ్ సంయుక్తాధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం అఖిల భారత ముస్లిం మైనారిటీ సంస్థ ప్రధాన కార్యదర్శి ఏం.ఏ.సిద్దికీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సయ్యిద్ అజీజ్ పాషా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని 80 % వక్ఫ్ బోర్డు భూములు కనుమరుగు అ య్యాయని, కొన్ని భూములు బడా రియల్ ఎస్టేట్ భూ కబ్జాదారుల కబంధహస్తాల్లో చిక్కుకొని ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. వక్ఫ్ మాఫియా ఇప్పటికి రెచ్చిపోతూ వక్ఫ్ భూములను యథేచ్ఛగా ఆక్రమిస్తున్న, భారీ వక్ఫ్ ఆస్తులను మోసపూరితంగా విక్రయిస్తున్న, వక్ఫ్ అధికారులు పట్టిం చుకోవడంలేదని అయన ఆరోపించారు. మతపరమైన లేదా మానవతా కార్యకలాపాల అవసరాల కోసం దానం చేయబడ్డ వేల కోట్ల వక్ఫ్ ఆస్తులను కాపాడడంలో తెలం గాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అయన ఆగ్రహం వ్యక్తం చేసారు. హిందూ దేవాలయాల ఆస్తుల రక్షణ కోసం దేవాదాయ, ధర్మాదాయ శాఖకు కమిషనరేట్ హోదా, న్యాయ అధికారాలు కల్పించినట్లు, వక్ఫ్ బోర్డు కు న్యాయ అ ధి కారాలు ఎందుకు కల్పించడంలేదని అయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తక్షణమే స్పందించి వక్ఫ్ మాఫియాపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకొని, రాష్ట్రంలో కబ్జాకు గురైన వక్ఫ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకొని రక్షించాలని సయ్యిద్ అజీజ్ పాషా విజ్ఞప్తి చేసారు. ఏం.ఏ. సిద్దికీ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తుల రక్షణలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తుందని, వక్ఫ్ ఆస్తుల రక్షణకై,వక్ఫ్ బోర్డు కు కమిషనరేట్ ఏర్పాటు చేసి న్యాయ అధికారాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జులై రెండో వారంలో సామూహిక ధర్నాను నిర్వహిస్తున్నామని ఏం.ఏ. సిద్దికీ తెలిపారు. అఖిల భారత ముస్లిం మైనారిటీ సంస్థ అధ్యక్షులు సయ్యిద్ ముక్తార్ హుస్సేన్, నేతలు ప్రో. అన్వర్, ఎండి. అలీ, తహసీమ్ మజార్, కాంగ్రెస్ నేత ఎస్కె. ఆఫ్జల్ ఉద్దీన్, బాంసెఫ్ నేత డా. కుమార్ పాల్గొన్నారు.

బీసీలకు బిచ్చం కాదు రాజ్యాధికారం కావాలి



• బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి.రాజ్‌కుమార్

నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీలకు బిచ్చం కాదు రాజ్యాధికారం కావాలి అని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి.రాజ్‌కుమార్ అన్నారు. విద్యానగర్ బీసీ భవన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు రూ.లక్ష రూపాయలు స్కీమును ప్రకటించడం అందులో 14 కులాలకు మాత్రమే కేటాయించడం బీసీలకు బిచ్చంవేసినట్టే ఉందన్నారు. జ నాభాలో 50% పైగా ఉన్న బీసీలకు మొత్తం 96 కులాలలో కేవలం సంచర జాతులకు మాత్రమే ఇవ్వడం సిగ్గుచేటు అని అన్నారు. బీసీ మంత్రి ప్రతినెల దరఖాస్తు చేసుకో వచ్చనన్నారు. ప్రభుత్వ అధికారులు మాత్రం సమయం అయిపోయింది అని చెప్తున్నారు. బీసీలకు లక్ష రూపాయలు ఇవ్వడంలో ప్రభుత్వ అంతర్యమేమిటని, దీనికి రూ.లక్ష రూపాయలు నుండి పది లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తుంది. రైతుబంధుకు దళిత బంధుకు మిగతా వాటికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఒక బీసీలకే ఎందుకు గత ఎన్నికల్లో కూడా బీసీలకు ప్రకటించి నామమాత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. బీసీలో ఉన్న మొత్తం కులాలకు 10 లక్ష రూపాయలు పెంచే వరకు ఉద్యమం చేపడదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.నందగోపాల్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ బీసీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు

నిస్వార్థ సేవలోనే నిజమైన సంతృప్తి

• ప్రముఖ న్యాయవాది రాధికరావు

నవతెలంగాణ-బంజారా హిల్స్



నిస్వార్థంగా చేసే సేవలోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని ప్రముఖ న్యాయవాది రాధికా రా వు అన్నారు.వృత్తితో పాటు ప్రవృ త్తిగా సామాజిక సేవ చేయడమే లక్ష్యంగా నేతల కేర్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేయడం హర్షనీయ మని ఆమె అన్నారు. గురువారం నగరంలోని ఓ హెూటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ లోగోను వ్యవస్థాపకురాలు పద్మశ్రీ నేతల, మేనేజింగ్ ట్రస్టీ శ్రీకాంత్, సామాజికవేత్త జయచంద్రరెడ్డిలతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ సామాజిక సేవకు యువత ముందుకు రావడం అభినం దనీయమన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థితికి వెళ్లిన రాని సంతోషం సామా జిక సేవ ద్వారా వస్తుందని అన్నారు. ప్రతి పేదవాళ్లకు తమ ఫౌండేషన్ ద్వారా సహాయం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. పేద విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్ర మాలతో పాటు మొత్తం 56 రకాల సేవలను అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ ప్రసాద్, పృథ్విధర్ రావు, కార్తీక్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట



స్థాక సమస్యల పరిష్కారానికి చేస్తానని అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ లో స్థానిక అధికారులతో కలిసి పర్యటించిన అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్ కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి స్థానికంగా ఉన్న సమస్యలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్తీ ప్రజలు కార్పొరేటర్ దృష్టికి కచ్చ మోరి నాలాలో పూడికతీత పనులు సరైన విధంగా చేయడం లేదని, విపరీతమైన దుర్వాసన వెలువడుతుం దని, అందువల్ల నల్లా నీటిలో కలుషితమైన నీరు వస్తుందని స్థానిక ప్రజలు కార్పొరేటర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరి గింది. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధి కారులు సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని కచ్చా మొరి నాలాలో పూడికతీత పనులు వేగవంతంగా చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేద ని, ఉన్నతాధికారులు కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్తానని తెలియజేశారు. అదేవిధంగా సంబంధిత వాటర్ వర్క్స్ సిబ్బందిచే కలుషిత నీటి సమస్యని వెంటనే పరిష్కరించడం జరిగింది, అలాగే కచ్చ మోరి నాలా పైన క్యాప్ ఫీట్లు వేయి ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు సురేష్,రమేష్,కృష్ణ,నరసింహ,దేవేందర్,చందు సాధన,సాయివర్ష మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాక నర్సింగ్ గంగపుత్ర, సంతోష్ చారి,మరియు సంబం ధిత సిబ్బంది దుర్గ,రవి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల అమలుకు ఈ నెల 27న 'ఛలో ఇఎన్‌సీ'

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ కార్మికులు సుమారు 16 వేల మంది పని చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తల పెట్టిన ఇంటింటికి తాగునీరు ఇవ్వాలనే మిషన్ భగీరథ విజయవంతం కావడానికి కార్మికులు తీవ్ర శ్రమ చేస్తున్న ప్పటికీ వారి శ్రమకు తగ్గ వేతనాలు మాత్రం రాష్ట్ర ప్రభు త్వం, సంబంధిత కాంట్రాక్టర్లు ఇవ్వకుండా కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మి కుల ఐక్య వేదిక నాయకులు ఎం.నర్సింహ్మా (ఏఐటీయూసీ), కె.సూర్యం (ఐఎఫ్‌టీయు)లు విమర్శించారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 27న ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఇఎన్‌సి) కా ర్యాలయం, ఎర్రమంజిల్ వద్ద తలపెట్టిన ముట్టడి కార్యక్ర మానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ఇంటింటికి తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ పేరుతో పథకాన్ని ప్రారంభించటం జరిగిందని, దీని అమలుకు పెద్ద కాంట్రాక్టర్లకు ప్రాజెక్టులను ఇవ్వటం జరిగిందని ఈ కాంట్రాక్టర్లు కార్మికుల శ్రమ దోచుకొంటూ అతి తక్కువ జీతాలు ఇస్తున్నప్పటికీ, కనీస వేతనాలు, కార్మిక హక్కులు అమలు కాకున్నా రాష్ట్ర ప్రభు త్వ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలపై స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరిం చేందుకు ఈ నెల 27న ఇఎన్‌సి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు, రాము, బుట్టో, మహేశ్, కుమార్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను అమలు పరుస్తాం

• డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

నవతెలంగాణ-ఓయూ:



తెలంగాణా రాష్ట్ర సాధనకు అసువులు బాసిన అమర వీరుల త్యాగాలు వెలకట్టలే నివని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. సచివాలయం సమీపంలో గురువారం అమర వీరుల స్మారక కేంద్రం ప్రారంభాన్ని పురస్కరిం చుకొని సికింద్రాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి ట్యాంకు బండు వరకు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీని నిర్వహించారు. సితాఫలమండీలో ఈ ర్యాలీని కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, బీఆర్ఎస్ నేతలు రామేశ్వర్ గౌడ్, కిరణ్ కుమార్, కరాటే రాజు, జలంధర్ రెడ్డి, రాజ సుందర్‌లతో పాటు నేతలు పాల్గొన్నారు. సికింద్రాబాద్ లోని అన్ని డివిజన్ల నుంచి కార్యకర్తలు ర్యాలీలుగా తరలివెళ్ళారు.

అమరుల త్యాగాలను ప్రభుత్వం ఎప్పుడూ మరవదు



• ఎమ్మెల్యే దానం, ఎమ్మెల్సీ కవిత, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి..

నవతెలంగాణ-బంజారాహిల్స్

అమరుల త్యాగాల ఫలితాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు మర్చిపోదు వారి త్యాగాల పునాదిపై ఏర్పడ్డ ఈ పార్టీ మూడోసారి గెలిచి రాష్ట్ర ప్రజల అభివృద్ధిని సుస్థిరం చేస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మేయర్ గద్వాల విజ యలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్,వెంకటేశ్వర కాలనీ,సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్లు వెల్దండ వెంక టేష్, మన్నే కవితరెడ్డి, వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, ఖైరతాబాద్ డివిజన్ నాయకులతో కలిసి భారీ ర్యాలీగా ద్విచక్ర వాహనాలపై అమరుల స్థూపాన్ని ప్రారంభించడానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఘనస్వాగతం పలకడానికి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీగా వెళ్లారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే దానం నాగేందర్ కొంత ఆవేశపడుతూ మెల్లగా నడవాలని నగర మేయర్ విజయలక్ష్మి సహాయం కోరగా తనకన్నా చిన్న వయసు వాడివి ఆయాసపడితే ఎలా అని నవ్వుతూ అన్నారు. భుజంపై చేయి వేసి నడుస్తున్న క్రమంలో పలువురు విమర్శించగా మేయర్ తమది అక్క తమ్ముళ్ల బంధం అని నిత్యం ప్రజల్లో ఉండే దానం నాగేందర్ కొంత కాలంగా నిరంతరం తిరుగుతూ అనారోగ్యాల బారిన పడ్డా ప్రజాసేవకు అంకితం అవుతూ ముందుకు వెళుతున్నా రని అతను నిస్వార్థ సేవకు విమర్శలు తగదని హితువు పలి కారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అధ్య క్షులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



పెద్దమ్మ నగర్‌లో గల కాకతీయ వైన్స్ మూడు వైపులా కొలతలు వేస్తున్న తెలంగాణ స్టేట్ లోకాయుక్త అధికారులు మరియు ప్రొహిబిషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నాగరాజు యాదవ్‌కు ఉత్తమ సేవ పురస్కారం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



రాష్ట్ర ఆవిర్భావ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ గాంధీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్.ఎం. సీ చైర్మెన్ నాగరాజు యాదవ్ పలు సామాజిక సేవలు చేసినందుకు గాను వాటిని గుర్తించి మంత్రి చామకూర మల్లారెడ్డి ,మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, జిల్లా విద్యాధికారి విజయ కుమారిల చేతుల మీదుగా గురువారం కలెక్టరేట్‌లో ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు జల్దా లక్ష్మినాథ్, సభ్యుల ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కమిటీ హాల్ ఆవరణలో నాగరాజును యాదవ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసాల సత్యనారాయణ, నీలగిరి, తిమ్మయ్య, జగన్, సురేష్, దత్తు గౌడ్,రాంచందర్ పాల్గొన్నారు.

అమరుల సంస్మరణ తీర్మానంపై ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-దుండిగల్



అమరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణ రావుతో కలిసి అమరుల సంస్మరణ తీర్మానంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు మౌనం పాటించి, అమరులందరూ చిరస్మరణీయులని వారి త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని వారిని స్మరించుకుంటూ అమరుల సంస్మరణ తీర్మానం ప్రవేశపెట్టారు. సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసీ ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం



- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అమర వీరుల కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటామని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని బాలాజీనగర్ డివిజన్ ఆంజనేయనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆచార్య జయశంకర్ విగ్రహానికి, మలిదశ ఉద్యమంలో అమరుడైన అమరవీరుడు రాజారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కే.పి.హెచ్.బి కాలనీ అమరవీరుడు రాజారెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు , డీసీ రవికుమార్, కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మెడికల్ ఆఫీసర్ సోలోమన్, డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ లు పరామర్శించారు. అనంతరం 2012 మిలియన్ మార్చ్‌లో మరణించిన రాజారెడ్డి త్యాగం మరువలేనిదన్నారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాత అని ప్రొఫెసర్ జయశంకర్ స్మరణలో వారికి అశ్రునివాళ్లులర్పించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి భార్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగం కల్పించారన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి కష్టం వచ్చినా రాజారెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవాది హరినాథ్, ధర్మారావు, భూమండ్ల అశోక్, ఈదులకంటి అశోక్, శ్రీకాంత్, వెంకట్, చెరుకు సత్యనారాయణ గౌడ్, కిష్టయ్య, విష్ణు, యు.కృష్ణ, చిరంజీవి, యాదగిరి, శారద తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

మేడ్చల్ : రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మేడ్చల్ మండల పరిధిలో అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వీర్లపల్లి రజితరాజ మల్లారెడ్డి ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శైలజ విజయా నందా రెడ్డి, ఎంపీడీవో పద్మావతి, వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ సభ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటించి మున్సిపల్ కార్మికులకు మల్లారెడ్డి హెల్త్ సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఉద్యమకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ప్రభాకర్, కమిషనర్ రాములు,కౌన్సిలర్లు పాల్గొన్నారు. మండల పరిధిలోని నూతన్ కల్ గ్రామంలో సర్పంచ్ కవిత జీవన ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి విద్యా ర్థులకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ సద్ది సురేష్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. డబిల్ పూర్ గ్రామంలో సర్పంచ్ గీతా భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పి ంచారు. అనంతరం సర్పంచ్ మాట్లా డుతూ అమరుల త్యాగాల ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిం దన్నారు. ఉపసర్పంచ్ సత్యనారా యణ, వార్డు సభ్యులు, నాయ కులు భాగ్య రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్య క్షుడు శ్రీరామ్‌రెడ్డిలు పాల్గొన్నారు

రాష్ట్ర అవతరణ దశాబ్ది ముగింపు ఉత్సవ సంబరాలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం సాయంత్రం రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ పారిశ్రామిక వాడలో గల వి. విఈ. ట్రాన్స్‌ఫార్మర్స్ పరిశ్రమ ఆవరణలో యాజమాన్యం, కార్మికులు, బాణసంచా కాల్చి కేక్ కట్ చేస్తూ ఈ వేడుకలు ఎంతో సంబరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ఎండి. ఐ. వినోద్ కుమార్, టి. వెంకటేశ్వరరావు యాజమాన్యం ,కార్మికులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూతనందించాలి



- లయన్ ఎస్. నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు చేయూతనందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముం దుకు రావాలని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (ఎల్‌సీఐఎఫ్) ఏరియా లీడర్ లయన్ ఎస్. నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ సెలబ్రిటీస్ అధ్యక్షులు ఏ.విటల్ రావు పాటిల్ అధ్యక్షతన కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ పరిధి ,జగద్గిరిగుట్ట డివిజన్‌లోని జగద్గిరి నగర్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ సెలబ్రిటీస్, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నలంద, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పేరెల్స్, ప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లయన్స్ ప్రతినిధులు కౌన్సిల్ చైర్ పర్సన్ లయన్ ఎం .విద్యాసాగర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కమల్ కిషోర్ అగర్వాల్, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ టి. రాజేంద్రప్రసాద్, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ (ఎల్‌సీఐఎఫ్) కోఆర్డినేటర్ లయన్ ఎస్.సాయిరామ్ రాజు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రెటరీ లయన్ దినేష్ కె గిల్డ, , ప్రాజెక్ట్ చైర్ పర్సన్ లయన్ శ్రీనివాస్ సాలికే ,లయన్ సురభి దుర్గా వాణితో కలిసి 75 బెంచీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసించిన వారే నేడు ఉన్నత హోదాలో ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకుని బాగా చదివి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు తమ లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించాలనే లక్ష్యంతో గత కొన్నేండ్లుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు లయన్ యస్. రవీందర్ రావు, లయన్ కొలన్ హనుమంత్ రెడ్డి. శ్రీనివాస్ గార్గే లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ సెలబ్రిటీస్ కార్యదర్శి సతీష్ కుమార్ బిరాదర్, లయన్స్ క్లబ్ ఆఫ్ నలంద కార్యదర్శి వివేకానంద్ జా, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పేరల్స్ అధ్యక్షులు సందీప్ షా, తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



- మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయ కులు పగుడాల బాబురావు అన్నారు. గురువారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ నగర్‌లో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారు లను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చెన్నా రెడ్డి, ఈఈ సత్యనారాయణ, డీఈ ఆనంద్, ఏఈ శ్రీనివాస్ , ఖదీర్, ఎండీ రషీద్, సుశీల్, భాస్కర్ రావు, శారద తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు గాలికి వదిలేసి దశాబ్ది ఉత్సవాలా..

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం కొంపల్లి కేంద్రంలో మున్సిపల్ కౌన్సిలర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్ నేతత్వంలో కేసీఆర్ పది తలల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జ్యోత్స్నా శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ కేసీఆర్ నాయకత్వంలో ఏం అభివద్ధి చేసిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. కొంపల్లి మున్సిపాల్టీలో నీటి సమస్యతో పాటు అధిక నల్లా బిల్లుల సమస్య ఉండగా నీటి పండుగ ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కుత్బుల్లాపూర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ఓటమి భయంతో రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తు న్నారని, రాబోయే రోజుల్లో దేశంలో రాహుల్ గాంధీ నేతత్వంలో, రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావలి గోపాల్, మాజీ ఎంపీటీసీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందాడి సుదర్శన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, పూర్ణ చందర్ రావు, గోపాల్ రావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు



- ఇంటర్నేషనల్ యోగ గురువు మోర్ల రామకృష్ణ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నిత్యం యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఇంటర్నే షనల్ యోగ గురువు మోర్ల రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్స వం సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ రమ్య గ్రౌండ్ మిత్ర బందం సభ్యులు కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేస్ రాఘవేంద్ర హోటల్లో ఇంటర్నేషనల్ యోగా గురువు మోర్ల రామకృష్ణను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అక్కడ ఉన్న వారందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలి అంటే మంచి ఆహారం తీసుకోవడమే కాకుండా శరీరానికి సరిపడా వ్యాయామం చేయాలన్నారు. జీవితంలో యోగాన్ని ఒక భాగంగా చేసుకోవాలన్నారు. కట్టా నరసింగరావు, కుర్రా గౌరీశంకర్, అయినంపూడి శివ సత్యనారాయణ, అత్తోట శివరామకుమార్, గౌరవరపు హనుమంతరావు, షేక్ సత్తార్ మంచికలపూడి కుప్పుస్వామి తదితరులు పాల్గొన్నారు.

పదిలో జీపీఏ 10 సాధించిన అఫ్షాన్ జబీన్‌కు ఉత్తమ పురస్కారం




నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

10వ తరగతి(2022-23) పరీక్ష ఫలితాల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అఫ్షాన్ జబీన్ జీపీఏ 10/10. మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచింది. ఈ మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మేడ్చల్ కలెక్టరేట్‌లో మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, జిల్లా విద్యాశాఖఅధికారిని విజయ కుమారి చేతుల మీదుగా గురువారం అఫ్షాన్ జబీన్ ప్రతిభా పురస్కారం అందుకుంది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జావిద్‌తో పాటు ఉపాధ్యాయుల బందం పాఠశాలలో విద్యార్థి అఫ్షాన్ జబీన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, ఈ ప్రాంతానికి ,జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆశీర్వదించారు. తమ పాఠశాల విద్యార్థినిజిపిఏ 10/10 సాధించడం భావితరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు సిల్వర్ మనీష్‌ను సత్కరించిన బండి రమేష్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించు కుని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ఉద్యమకారులను గురువారం ఘనంగా సత్కరించా రు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నుంచి తెలంగాణ ఉద్యమకారుడు సిల్వర్ మనీష్ కుమార్‌ను శాలువాతో బండి రమేష్ సత్కరించారు.

ప్రజా సంఘాల ఐక్య వేదిక బస్సు యాత్ర



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో, ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా సంఘాల నాయకులు ఏం శంకర్, సీఐటీయూ మండల కార్యదర్శి కే కష్ణ నాయక్, ఎస్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు ఏ రంగారెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, డీవైఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, కేవీపీఎస్ నాయకులు నరసింహ లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 61 కేంద్రాల్లో 48000 మంది పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసి గత సంవత్సరం నుండి నివసిస్తున్నారని, వారికి అక్కడే పట్టాలిచ్చి, పక్కా ఇల్లు నిర్మించాలని కోరుతూ, తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 27 వరకు 17 జిల్లాల్లో 61 కేంద్రాల్లో బస్సు యాత్ర చేపట్టి, చివరికి ఇబ్రహీంపట్నంకు చేరుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా మండల కేంద్రాల్లో ప్రజా సమస్యలపై ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో, బస్తీలలో సర్వేలు నిర్వహించి ఆయా సమస్యల పరిష్కారానికి ప్రజాసంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో, కూకట్ పల్లి మండలంలో ఈనెల 25న రిలే నిరాహార దీక్షలు, 26న మండల కార్యాలయం వద్ద ధర్నాలు, వచ్చే నెల జూన్ 3న కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాలు ఉంటాయన్నారు. ఈ ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే అర్హులైన వారికి ఇవ్వాలని, కాలి జాగ ఉన్నవారికి రూ. ఐదు లక్షల, బీసీలకు లక్ష రూపాయల లోన్ వెంటనే మంజూరు చేయాలని, జీవో 58 59 ప్రకారం పట్టాలు, అర్హులైన వారందరికీ పెన్షన్లు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజు, రాము, ధర్మరాము, శ్రీను, వెంకటేష్, మహేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మేయర్ నీల గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్‌లతోపాటు వారిని శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు మహిళా నాయకులు, ఇతర ముఖ్యులు తదితరులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



నవతెలంగాణ-దుండిగల్

మృతుని కుటుంబానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కాప్రా



చర్లపల్లి డివిజన్ కుషాయిగూడకి చెందిన సోమ్లా నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, ట్రస్టు ప్రతినిధి నేమూరి మహేష్ గౌడ్ రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఇస్లావత్ రాజేష్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ విఠల్ నాయక్, ప్రధాన కార్యదర్శి దొంతు రవి నాయక్, రమేశ్ నాయక్, మధు నాయక్, ప్రశాంత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని రెడీమిక్స్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి

- హెచ్ఎండీఏ కమిషనర్‌కు గండి అంజయ్యగౌడ్ ఫిర్యాదు

నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలో అనుమతుల్లేకుండా రెడీమిక్స్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్నారనీ, వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హెచ్ఎండీఏ కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకుడు గండి అంజయ్య గౌడ్ ఫిర్యాదు చేశారు. రాంపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 222లో సుమారు మూడెకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న రెడీమిక్స్ కంపెనీకి మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. గతంలో రెడీమిక్స్ పనులు నిలుపుదల చేయాలని మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కమిషనర్‌కు వివరించారు. రెడీమిక్స్ కంపెనీ పక్కనే పెద్ద కాలనీ ఉందనీ, కాలనీవాసులు రెడీమిక్స్ కంపెనీతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాంపల్లి చెర్లపల్లి రహదారి గుండా రెడీ మిక్స్ కంపెనీల వల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు గురి అవుతున్నారనీ, అనుమతుల్లేని రెడీమిక్స్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్ఎండీఏ కమిషనర్‌ను కోరారు.

అర్హులైన పేదలందరికీ 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి

- జీఓ 58 ప్రకారం రెగ్యులరైజ్ చేయాలి
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-బేగంపేట్



తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మారెడ్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ, డీవైఎఫ్ఐఏఐడీడబ్ల్యూఏ, కేవీపీఎస్ సంఘాల అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఆర్ఐ రాధికకు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని హామీనిచ్చి పదేండ్లు కావస్తున్నా నగరంలోని పేదలకు ఇప్పటి వరకు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. నగరంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా ప్రభుత్వ భూములను భూకబ్జదారులు కబ్జా చేస్తున్నా పట్టించుకోవటం లేదన్నారు. పేద ప్రజలు తల దాచుకోవడానికి గతంలో మహీంద్రాహిల్స్‌లోని ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే పోలీసులతో తొలగించి కేసులు పెట్టించినట్టు తెలిపారు. రాష్ట్రంలో పేదలు గుడిసెలు వేసుకుంటే ఒక న్యాయం, అధికార పార్టీలో ఉన్న నాయకులు, కబ్జాదారులు కబ్జా చేస్తే ఒక న్యాయమా అని ప్రశ్నించారు. గతంలో అందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వకుంటే ఓట్లు అడగమని సీఎం కేసీఆర్ చెప్పినట్టు గుర్తు చేశారు. ఇప్పుడు ఏ విధంగా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తున్నాయి అని హడావిడిగా సంగారెడ్డిలోని కొల్లూరులో డబుల్ బెడ్ రూం ఇండ్లు ప్రారంభిస్తున్నారనీ, అలాగే నగరంలోని అర్హులైన పేద ప్రజలందరికీ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జీవో 58 ప్రకారం దరఖాస్తుదారులందరికీ ఇండ్లను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలనీ, లేని పక్షంలో పేదలందరినీ సమీకరించి ఆందోళన, పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నగర నాయకులు అజయ్ బాబు, సీఐటీయూ నాయకులు మల్లేష్, మధు, రజక సంఘం నగర కార్యదర్శి గోపాల్, మహిళా సంఘం నాయకురాలు అంజమ్మ, బాబర్, నాయకులు సత్యనారాయణ, బాలమణి విజయ్, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాహణ ఇలాగేనా..?

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మల్కాజిగిరి సర్కిల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిస్తుంది. తడి, పొడి చెత్త డబ్బాలు.నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీకి వెళ్ళే దారిలో ఈ చెత్త డబ్బాలు చెట్ల కింద వృథాగా పడి ఉన్నాయి. అటు అధికారులు, ఇటు సిబ్బంది ఎవరూ పట్టించుకోక పోవడంతో ఇలా నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఫలితంగా చెత్త అంతా రోడ్ల పైనే చేరుతుంది. తడి, పొడి చెత్తను వేర్వేరుగా బుట్టల్లో వేయాలని ప్రధాన రహదా రుల్లో ఏర్పాటు చేసిన చెత్త డబ్బాల నిర్వహణను పట్టించుకోకపోవడంతో పేరుకే చెత్త డబ్బాలను ఏర్పాటు చేసినట్టు ఉందని స్థానికులు అంటున్నారు. ఇక్కడ ఒక్క చోటే కాదు... మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్లో పలు చోట్ల ఏర్పాటు చేసిన చోట కూడా ఈ డబ్బాల నిర్వహణ తీరు ఇలాగే ఉంది. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారుతుంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తడి పొడి చెత్త డబ్బాల నిర్వహణ సరిగా ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

చిర్యాలలో బఫర్ జోన్లను మింగేస్తున్న పాలకవర్గం



నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని చీర్యాల గ్రామపంచాయతీ పరిధిలో బఫర్ జోన్లలో నాళాలు, ఇనాం భూముల్లో అక్రమ వెంచర్లు చేసి అమాయక ప్రజలకు అక్రమ అనుమతులు ఇస్తూ రూ.కోట్ల ప్రజా ధనాన్ని చీర్యాల పాలకవర్గం దోచుకుటుందని హ్యూమన్ రైట్స్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అరవింద్ అన్నారు. బుధవారం చీర్యాలలో వారు విలేకర్లు, గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలో భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనీ, పలువురు యువకులు గ్రామపంచాయతీ పరిధిలో వందల్లో అక్రమ నిర్మాణాలు అక్రమ అనుమతులు అక్రమ వెంచర్లు చేసి ప్రభుత్వ భూములు బఫర్ జోన్లు నాళాలు కబ్జాలు చేసి వెంచర్లుగా మలిచి రూ.కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ కుంభకోణంలో అధికార ప్రతిపక్షాలు కుమ్మక్కైనట్టు ఎన్నోసార్లు రుజువు చేసినా ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్నారన్నారు. కొంతకాలంగా చీర్యాలలో ఎనిమిది మంది పంచాయతీ సెక్రెటరీలు మారడం ఈ చర్యకు దారితీసినట్టు తెలిపారు. అక్రమాలకు సహకరించని సెక్రెటరీలపై పాలకవర్గం కుట్రపూరితంగా బదిలీలు చేయించిందన్నారు. 2018 నుంచి చీర్యాల గ్రామంలో అనేక నకిలీ లేఔట్లు సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఆ అక్రమ లేఅవుట్‌లో వందల సంఖ్యలో నకిలీ అనుమతి పత్రాలని సృష్టించి ఒక్కొక్క నకిలీ అనుమతి పత్రానికి రూ.1,50,000 చొప్పున వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారనీ, ఈ విషయమై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అక్రమాలను తొలగించాలని రిపోర్టులు ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. చీర్యాల గ్రామంలోని ప్రజాప్రతినిధులు కలిసి అక్రమాలకు పాల్పడుతూ ఊరిని దోచుకుంటున్నారనీ, ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపిస్తున్నారనీ, ప్రశ్నించిన వారిపై ఎదురు దాడికి దిగుతున్నారనీ, ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ప్రజలు చీర్యాల గ్రామపంచాయతీలోని బఫర్ జోన్‌లో నాళాలపై ఇల్లు కొనుక్కొని మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాజీ సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ గ్రామంలోని యువకులు చెప్పేది నిజమే అనీ, భారీ వర్షాలు పడితే ఈ కాలనీలు కొట్టుకుపోతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌యూఐ మేడ్చల్ జిల్లా సెక్రెటరీ కొమ్ము ప్రవీణ్ కుమార్, రాగుల అరుణ్, చీర్యాల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి అభిలాష్ రెడ్డి, కోల సాయినాథ్ యాదవ్, పోతగళ్ల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ మెడికల్ యూనిట్ వాహనం ప్రారంభం

నవతెలంగాణ-బేగంపేట్



ప్రజలకు వైద్య సేవలను చేరువ చేసే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమా టోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలి పారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద ప్రభుత్వ, రెడ్ క్రాస్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించ నున్న మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. వాహనం లోపలికి వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్లు అందుబా టులో లేని ప్రాంతాల్లో పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో 60 ఏండ్ల వయసు పైబడిన వృద్ధుల వద్దకు ఈ వాహనం వెళ్ళి ఉచితంగా వైద్య సేవలు అందిస్తుందనీ, అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా అందజేస్తారని పేర్కొ న్నారు. 14 జిల్లాల్లో ఈ విధమైన 17 వాహనాల ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ వాహనంలో ఒక డాక్టర్, ఒక నర్స్, ఒక టెక్నీషియన్, ఒక అసిస్టెంట్ ఉంటారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటికే పేదలు అధికంగా నివసించే ప్రాంతాల్లో బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించ డమే కాకుండా 57 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అన్ని రకాల ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొ చ్చినట్టు వివరించారు. ప్రజలు కూడా ప్రభుత్వం అందిస్తు న్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సీఈఓ మదన్ మోహన్, కో-ఆర్డినేటర్ స్వర్ణలత, అడ్వైజర్ శ్రీనివాస్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రాజేందర్, సీనియర్ సిటిజన్ సహదేవ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనం వృధా చేయడం శోచనీయం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



సీఎం కేసీఆర్ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజా ధనాన్ని వృథా చేయడం శోచనీయమని కాంగ్రెస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. గురువారం కాంగ్రెస్ ఏ, బీ బ్లాక్ కమిటీల ఆధ్వర్యంలో నేరెడ్‌మెట్ ఎక్స్ రోడ్డు వినాయకుని గుడి నుంచి ఆర్డీఓ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్యాలయంలో ఆర్డీఓ అందుబాటులో లేక పోవడంతో డీఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పదేండ్ల పాలన పూర్త వుతున్నా ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీనీ నెరవేర్చ లేదన్నారు. దశాబ్ది ఉత్సవాలు పేరిట ఆర్భాటానికి రూ.కోట్లు వెచ్చించడం తగదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, కేజీ టూ పీజీ పీజీ ఉచిత విద్య, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి, పోడు భూముల పట్టాలు, రైతు రుణమాఫీ, 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్లు ఏ ఒక్క హామీ నెరవేర్చలేకపోయారని తెలిపారు. కాంగ్రెస్ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. హామీల అమలు కోసం ఎమ్మెల్యే ఇల్లు ముట్టడిస్తామనీ, ఇంకా హామీలు అమలుచేయకపోతే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గుత్తి రామచందర్, వినోద్‌యాదవ్, సానాది శంకర్, ఉమేష్ సింగ్, సంతోష్ ముదిరాజ్, ప్రవీణ్, టీకే.శ్రీనివాస్, పోల్కం వెంకటేష్, రాములు, దోలి రమేష్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణగౌడ్, రెబ్బ వాసు, కుట్టి శ్రీనివాస్ యాదవ్, విట్టల్, సూర్య ప్రకాష్, బుచ్చిబాబు, ప్రవీణ్, సంతోష్ యాదవ్, నరసింహ గౌడ్, సాయికుమార్, జాన్, షేక్, జె కే సాయి, మోహన్ యాదవ్, బాలకష్ణ, శ్యాం రావు, శ్రీనివాస్, ఆశ, కష్ణ వేణి, ప్రభా, స్వప్న రోజా రమణి, వీనస్ మేరీ, విజయ లక్ష్మి, నిర్మల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మేడ్చల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా సుంకరి వెంకటేష్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



తెలంగాణ తెలుగుదేశం పార్టీ మేడ్చల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా సుంకరి వెంకటేష్ నియమితులయ్యారు. గురువారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సుంకరి వెంకటేష్ నియమకపు పత్రం అందజేశారు. కీసర మండలం, భోగారం గ్రామానికి చెందిన సుంకరి వెంకటేష్ టీడీపీలో చురుకైన కార్యకర్త నుంచి మండల అధ్యక్షుడిగా, జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నో బాధ్యతలు చేపట్టి పార్టీ పటిష్ఠత కోసం నిరంతరం పని చేస్తునందుకు గాను పార్టీ అధిష్టానం గుర్తించి ఈ పదవిని కట్టబెట్టింది. దీంతో మండలో టీ టీడీపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ గుర్తించి నియోజకవర్గ స్థాయిలో పదవి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కంది కంటి అశోక్ కుమార్ గౌడ్, టీ టీడీపీ నాగారం మున్సిపాలిటీ అధ్యక్షుడు కొండా జంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమా శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌ను సుందరంగా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

25వ డివిజన్‌ను సుందరంగా తీర్చిదిద్దుతానని ఆ డివిజన్ కార్పొరేటర్ జామల్పూర్ నవీన్ కుమార్ అన్నారు. గురువారం కార్పొరేషన్‌లోని 25వ డివిజన్‌లో రూ.5లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జవహర్‌నగర్ అభివృద్ధి చెందుతుందన్నారు. రూ.కోట్లతో ప్రగతి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో కార్పొరేషన్ ను కనీవిని ఎరగని రీతిలో అభివృద్ధి చేస్తు మన్నామని తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగన్న, బాల్‌రాజు, డివిజన్ అధ్యక్షుడు శేఖర్, నాయకులు శ్రీమన్, నర్సింహా, కృష్ణయాదవ్, బాబు, శివ పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మల్కాజిగిరి తహశీల్దార్



- వికలాంగుడికి ఐదు నిమిషాల్లో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల అప్పగింత

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి తహసీల్దార్ వెంకటేశ్వరరావు మరో మారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఓ వికలాంగుడు తనకు కావాల్సిన ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసిన ఐదు నిమిషాల వ్యవధిలోనే సంబంధించిన పత్రాలను అప్పగించి ఔరా అనిపించారు. వివరాల్లోకి వెళ్తే.. నేరేడ్‌మెట్‌కు చెందిన కార్తీక్ (వికలాంగుడు) కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం నాలుగు రోజుల క్రితం మీ సేవాలో దరఖాస్తు చేసుకున్నాడు. తను ఒక్కడే కార్యాలయానికి వెళ్ళలేక పోవడంతో ఓలా బైక్‌ని బుక్ చేసుకుని మూడు రోజుల నుంచి మండల కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడు. అయినా తన పని కావడం లేదు. దీంతో గురువారం మరో మారు 12 గంటల సమయంలో మల్కాజిగిరి మండల కార్యాలయానికి వచ్చిన కార్తీక్‌ను, అప్పుడే కార్యాలయానికి వస్తున్న తహశీల్దార్ వెంకటేశ్వర్‌రావు గమనించారు. తను వచ్చిన పని ఏంటని కార్తీక్‌ను తహశీల్దార్ అడిగి అన్ని వివరాలు తెలుసుకున్నారు. అతనికి ఇవ్వాల్సిన కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందించేందుకు ఆర్ఐ, తహసీల్దార్‌తో రిపోర్ట్ రాయించి ఐదు నిమిషాల్లో ఆ వికలాంగునికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఇటీవల జిల్లా ఉత్తమ ఉద్యోగిగా తహశీల్దార్ వెంకటేశ్వర రావు అవార్డును అందుకుని ఆ పదవికి వన్నె తెచ్చారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తాను ఏ ఉద్యోగం చేసినా అక్కడి ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటానని చెప్పారు.

కలెక్టరేట్‌లో ఘనంగా అమరవీరుల సంసర్మణ దినం

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ 12 మంది అమరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి సూర్యలత, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఆనంద్‌బాగ్ ఆర్‌యూబీ దగ్గర ఉన్న సాయి బాబా ఆలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సునీత రాముయాదవ్, మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు బాగ్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ..

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనీ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 100 మందితో బైక్ ర్యాలీగా ఆల్వాల్ ముత్యాలమ్మ టెంపుల్ వరకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, ఉపేందర్, ఉమాపతి, బ్రమ్మయ్య, నాగేష్, శంకర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి మర్రి ఆదిత్యారెడ్డి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో ఎంఏ (సోషియాలజీ) చదువుతున్న పి.నిఖిల్ కుమార్ అనే దళిత విద్యార్థికి మర్రి చెన్నారెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ మర్రి ఆదిత్యారెడ్డి ఆర్థికసాయం అందించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో సదరు విద్యార్థిని కలిసి అండగా ఉంటానని హామీనిచ్చారు. ఈ సందర్భంగా మర్రి ఆదిత్యారెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానన్నారు. ఆర్థిక కారణాల వల్ల చాలామంది అర్ధాంతరంగా చదువులు మానేస్తున్నారనీ, అలాంటి వారికి ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తానని తెలిపారు. అలాగే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా, జీవనోపాధి కల్పించేలా తోడుంటానని తెలిపారు. నిఖిల్ అనే విద్యార్థి ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్‌లో జరిగే సోషియాలజీ సమ్మిట్‌లో పాల్గొనను న్నారు. తండ్రి దినసరి కూలీ కావడంతో ఈ ఖర్చులు భరించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలోనే మర్రి ఆదిత్యారెడ్డి ఆర్థిక సాయం అందించారు. అలాగే ఉన్నత చదువులకు సాయం చేస్తానని భరోసా కల్పించా రు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ ఫౌండర్ డా.వరంగల్ రవి, విద్యార్థులు, విద్యార్థిసంఘాల నాయకులు పాల్గొన్నారు.



కుక్కకాటు బాధితుడికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాప్రా



మీర్‌పేట్ డివిజన్ నర్సింహా నగర్‌కి చెందిన రాజుబాబు మూడు రోజుల క్రితం కుక్క కాటుకి గురి కావడంతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూసరి నవీన్ గౌడ్, జానీ, రాకేశ్, కుమార్, మనీష్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE AT SANGAREDDY

M.V.O.P.No. 15 of 2022

Between:-
Smt. K. Anasuya ...Claimant
AND
Ramesh Goud and (3) others ...Respondents

NOTICE

To
Ramesh Goud Kamagani S/o. Narsaiah, age 49 years, Occ: Driver and Owner of DCM No. TS10UA0267, R/o. H.No.3-5-51, Indiranagar, Near H.P. Gas, Ramanthapur, Uppal, Medchal District. ...Respondent No.1

Whereas, the claimant filed the M.V.O.P. No.15 of 2022 against you and others on the file of the Hon'ble III Addl. District Judge at Sangareddy claiming compensation on account of injuries sustained by her in a motor vehicle accident and the said M.V.O.P. is now stands posted to 20-07-2023 for your appearance.

Hence, you are hereby informed to appear before the Hon'ble III Addl. District Judge at Sangareddy on 20-07-2023 at 10.30 a.m., either in person or though counsel. failing which, the matter will de decided ex-parte as per law.

(By order of the Court)
(C. NARSING RAJ)
Advocate,
4-8-122/B, Beside I.B.
Manjeera Nagaer
Sangareddy Dist
Ph: 9440451769

IN THE COURT OF THE HON'BLE II ADDL SENIOR CIVIL JUDGE CUM II ADDL ASSISTANT SESSIONS JUDGE RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR.

I.A.NO. 179 / 2023 IN O.S. NO. 1102 / 2017

Between:
Smt. Sakku Bai .....Petitioner/Plaintiff
AND
M. Shankaraiah and others ....Respondents/Defendants

NOTICE

To.
Sunkoju Ramesh (D-4), S/o Late Somaiah,Aged:56 Years, Occ: Business, R/o H.No. 5-5-868, Jahangir Nagar, LB Nagar, RR. Dist.
G. Dasharath (D-5) S/o Late Ramdas, Aged about 55 years, Occ; Business, R/o. 2-3-734/B/27, Shankar Nagar, Amberpet, Hyderabad.

The plaintiff herein had filed the above suit for partition separate possession and cancellation of Sale Deed against defendants The Hon'ble Court was pleased to order for substitute service, same matter is Posted to 05-07-2023 Hence, requested to appear before Hon'ble Court at 10:30 a.m. on the said date either personally or through your authorized counsel, for submitting your claim or otherwise the matter will be adjudicated as per
Hence, this notice.

(BY ORDER OF THE COURT)
(G.SRINIVAS)
ADVOCATE
Off.H.No.2-2-63 Opp Rajedranagar Court Complex Upperpalli
RR. Dist.Ph:9391188761

BEFORE THE ADMINISTRATOR-GENERAL–STATE SUCCESSION COURT (FOR THE STATE OF TELANGANA AND ANDHRA PRADESH (Testamentary & Intestate Jurisdiction) At HIGH COURT, HYDERABAD (DISTRICT JUDGE CADRE)

C.A.NO. 18 OF 2023

Between:
1. Smt.Pasupuleti Janaki W/o.late Pasupuleti Mohan aged about 60 years, Occ:Housewife R/o. H.No.1-3-683, Kavadiguda, Musheerabad Hyd-80
2. Pasupuleti Kamalakar, S/o.late Pasupuleti Mohan aged 46 years, Occ:Pvt.Service R/o. H.No.1-3-683, Kavadiguda, Musheerabad Hyd-80 ...Petitioners

AND

1. The Manager
The Union Bank of India (old Andhra Bank) Venkatapuram Branch, Alwal, Secunderabad.
2. The Manager
The Indian Overseas Bank Loyola Academy Branch, Alwal, Secunderabad.
3. Life Insurance Corporation of India Rep.by Branch Manager Balanagar Branch, Hyderabad.
4. Pennar Paterson Securities Limited Rep.by its Authorized person Chikoti Gardens, Begumpet, Hyderabad-16
5. To all Concerned. ...Respondents

NOTICE

The above named Petitioners have filed the above C.A.No. 18 of 2023 for grant of Succession Certificate/Letter of Administration U/s.29 of the Administrator General Act, 1963 in favour of 1 st petitioner to Smt.Pasupuleti Janaki W/o. late Sri.Pasupuleti Mohan Naidu to receive the matured amounts which are laying with the respondents.
The C.A stands posted on 21-07-2023 at 11.00.A.M. If anybody have got any objection for grant of the above relief in favour of the said petitioner they may file their objections before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per the Rules.

(By order of the Administrator General Court)
M.PHANI KUMAR
J.Madavi Latha-
Advocates,
Ofc:6-3-609/31, Anand Nagar Colony
Khairatabad, Hyderabad -04.

IN THE COURT OF HON'BLE IIND ADDL. SENIOR CIVIL JUDGE CUM IIND ASST SESSIONS JUDGE, MALKAJGIRI COURT, AT : MALKAJGIRI

OS.No.2096 of 2022

(Notice under Order V Rule 20 of CPC

Between:
P.Janardhan Rao S/o Late P.Narsing Rao .....Plaintiff
And
Cheppala Swamy S/o Ch.Siddaiah .....Defendant

To
CHEPPALA SWAMY S/0 CH.SIDDAIAH, Aged 42 years, Occ: Pvt. Employee, R/o Plot No.21, Sri Laxmi Narasimha Swamy colony, Beside Sai Baba Temple, Kushaiguda, Secunderabad - 500 062, Telangana. Aadhar No.3999 5362 2573.

Whereas the Plaintiff has made an application vide I.A.No.370 of 2023 for Publication of Notice in OS No.2096 of 2022 on the file of IInd Addl Senior Civil Judge cum IInd Asst Sessions Judge, Malkajgiri Court, Malkajgiri. This is to give your notice that you are to appear before this Court on Dt.27.06.2023 for appearance and file your counter in OS No.2096 of 2022 and I.A.No 721 of 2022.
Given under Order of Court Dt.01.06.2023

BY ORDER

Sd/-
IInd Addl Sr.Civil Judge, Malkajgiri.
T VAIDYANATH
ADVOCATE
#6-1-788,
6-1-788, Near Ghmc Ward office Market Road, Khairtabad, Hyderabad - 500 004, Telangana. Cell No.9014571628
E-mail: 2020vntingrikar9@gmail.com

IN THE COURT OF HON'BLE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI

O.S. No. 314 OF 2023

BETWEEN:
1. Thati Savithramma S/o. Late Thati Muthyalu, Aged about: 67 years, Occ: Household,
2. Thati Pandu S/o. Late Thati Muthyalu, Aged about: 46 years, Occ: Business,
3. Thati Mallesh S/o. Late Thati Muthyalu, Aged about: 43 years, Occ: Business,
4. Thati Dhanunjaya S/o. Late Thati Muthyalu, Aged about: 41 years, Occ: Pvt. Employee, R/o. H.No. 9-4, Lalitha Nagar, Konark Theatre Lane, Dilsukhnagar, Hyderabad.
5. E. Rajya Lakshmi W/o. Late E. Dhanunjaiah, D/o. Late Thati Muthyalu, Aged about: 47 years, Occ: Household, R/o. Plot No. 40, Huda Sai Nagar, Sushma Theatre Road, Vanasthalipuram, Hyderabad. **...Plaintiffs**

and

1. The Tahsildar, Saroornagar Mandal, R.R. District
2. All concerned **...Defendants**

To,
All concerned **...Defendant No. 2**

Please take notice that the Plaintiffs have filed the above suit to declare them as legal heirs of **Late Thati Muthyalu** and the same is posted on 14-07-2023, if any person/s having any objection/claims kindly appear either in person or through an Advocate in the above said court at 10-30 a.m. on the above said date, as otherwise the matter will be decided accordingly.

//By Order of Court//
Sd/- T. NARSIMHA REDDY,
Advocate
H.No. 1-7-99/A, "Arunodaya" Beside 'Sony Centre', Kamalanagar, ECIL Post, Hyderabad - 062. Cell: 9849373312.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY

I.A.No. 119 of 2022 in O.S.No. 101 of 2022

Between:-
M/s. Aaditri Housing Private Limited, Rep. by its Whole-time Director and Chairman ...Petitioner/Plaintiff
AND
Sri Panthulu Veera Reddy ...Respondent/Defendant

NOTICE

To
Sri Panthulu Veera Reddy S/o. Sri Ram Reddy, aged 85 years, Occ: Retd. Employee, R/o. H.No.13-164, Ram Reddy Nagar, Near Sanathnagar, Hyderabad - 502 319, T.S. ...Respondent/Defendant

Whereas, the plaintiff filed the suit vide O.S.No.101 of 2022 on the file of the Hon'ble II Addl. District Judge at Sangareddy for specific performance of Agreement of Sale dated 15-06-2020 along with I.A.No.119 of 2022 for interim injunction in respect of suit schedule land against you and the said I.A. is now stands posted on 10-07-2023 for your appearance.

'Hence, you are hereby informed to appear before the Hon'ble II Addl. District Judge at Sangareddy on 10-07-2023 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

(By order of the Court)
(C. NARSING RAJ)
Advocate,
4-8-122/B, Beside I.B.
Manjeera Nagaer
Sangareddy Dist
Ph: 9440451769

నవతెలంగాణ 4
ఎల్బీనగర్
శుక్రవారం 23 జూన్ 2023

అమరులకు నివాళి



నవతెలంగాణ-ఘట్కేసర్

మండలంలోని కొర్రెంల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం దశాబ్ది దినోత్సవాల సందర్భంగా తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తందుల రాజు, కార్యదర్శి కవిత, ఎంపీటీసీ బొడ్డు వినోద, వార్డు సభ్యులు ఆంజనేయులు, భాస్కర్, బాబు, లక్ష్మి, దుర్గరాజు గౌడ్, నాయకులు యాదగిరి, సురేందర్ రెడ్డి, మన్యం రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

26న మినీ శిల్పారామం, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభం



నవతెలంగాణ - ఉప్పల్

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని మినీ శిల్పారామం, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, స్కై వాక్‌లను ఈ నెల 26న మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఉప్పల్ శిల్పారామం, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, స్కైవాక్‌లను గురువారం సందర్శించి, ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం జనరల్ మేనేజర్ అంజయ్య, హెచ్ఎండీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు, డీఈ అరుణ, ఏఈ వెంకటేష్, జీహెచ్ఎంసీ ఉప్పల్ మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, ఉప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హెచ్ఎండీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాధనలో అమరుల త్యాగం అజరామరం

- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - మీర్ పేట్

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగం అజరామరం అని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరి రోజు అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లెలగూడ సందే చెరువు కట్టపై అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, బాలాపూర్ చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అమరవీరులు ఆత్మ బలిదానాలు చేశారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం, సూర్యచంద్రులు ఉన్నంతవరకూ అమరవీరుల త్యాగం చెరిగిపోదని ధ్రువతారాలుగా వెలుగొందుతారని పేర్కొన్నారు. అమరవీరులు, ఉద్యమకారులు కలలుగన్న రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి దిశగా సీఎం కేసీఆర్ తీసుకెళ్తున్నారని కొనియాడారు. బంగారు తెలంగాణ దిశగా తెలంగాణ ప్రభుత్వం 9 ఏండ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని మరోసారి ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వర్, డీఈ, ఏఈ, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలమే నేటి తెలంగాణ రాష్ట్రం

- మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

అనేక మంది అమరుల త్యాగ ఫలమే నేటి తెలంగాణ రాష్ట్రం అని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనా శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరాష్ట్ర సాధనలో ప్రాణాలను బలిదానం చేసిన అమరవీరులను, వారి త్యాగాలను స్మరించుకుంటూ మంత్రి చామకూర మల్లారెడ్డి.. జాయింట్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డిలు తెలంగాణ తల్లి విగ్రహం, అమరవీరుల స్మారక స్థూపాలకు పుష్పాంజలి ఘటించి..నివాళులర్పించారు. తర్వాత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ...ఉమ్మడి రాష్ట్రంలో అణచివేతకు గురైన తెలంగాణను అమరుల త్యాగఫలంతోనే సాధించుకున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తూ.. తెలంగాణను సంక్షేమం, అభివృద్ధిలో దేశానికి దిక్సూచిగా మార్చి ఆదర్శంగా నిలపడంతో పాటు సబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, అమరుల సంస్మరణ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ వంశీ కృష్ణ, మేడ్చల్ గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, మేడిపల్లి సీఐ గోవర్ధన గిరి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, పట్టణ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి కాలేజీలో నాణ్యమైన విద్య



నవతెలంగాణ-సంతోష్ నగర్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక జూనియర్ కళాశాల సాగర్ కాంప్లెక్స్ పరిధిలోని కృష్ణవేణి కాలేజీ అని చైర్మన్ ప్రిన్సిపాల్ ఎన్నం ప్రియాంక మధు సూదన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ 2023 ఫలితాల్లో బీఎన్‌రెడ్డిలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థి ఎన్. సందీప్ ఆల్ ఇండియా 139వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. తర్వాత సిబ్బందితో కలిసి సందీప్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ల్యాప్ టాప్‌ను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ు పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-వనస్థలిపురం

వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ , సాయి స్థలి సేవాట్రస్టు వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయి బాబా మందిరం సెల్లార్ నందు ఓజోన్ హాస్పిటల్స్ మేనేజర్ గణేష్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు మాట్లాడుతూ పలువురికి ఉచిత షుగర్, బీపీ పరీక్షలను జనరల్ ఫిజీసియన్ డాక్టర్ అరుణ చేసినట్లు తెలిపారు. విన్ విజన్ హాస్పిటల్ వారి ఉచిత కంటి పరీక్షలను 85 మంది వినియోగించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజేందర్ రెడ్డి, జేఎల్ నారాయణ, వేణుగోపాల్, నాగరాజ్, రామ్మోహన్, కృష్ణ, సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు సత్య నారాయణ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, వెంకటరెడ్డి, రవీందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూల్‌కు రంగులు వేయించిన కృష్ణారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కుర్మల్ గూడ ప్రభుత్వ పాఠశాల భవనానికి గురువారం రూ.3లక్షల 50వేల సొంత నిధులతో వంశీధర్ పాఠశాల చైర్మన్ కంకణాల కృష్ణారెడ్డి రంగులు వేయించి మానవత్వం చాటుకున్నారు. కుర్మల్ గూడ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన విద్యాదినోత్సవ వేడుకలలో కంకణాల కృష్ణారెడ్డిని కార్పొరేటర్ బద్రమోని రోహిణి రమేష్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, స్థానిక కార్పొరేటర్లు, వంశీధర్ పాఠశాల డీన్ గోదాలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



నవతెలంగాణ- సంతోషనగర్

మలక్‌పేట్ నియోజకవర్గం పరిధిలోని కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మలక్ పేట్ నియోజకవర్గం ఇంచార్జి అజాంఅలీ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోజాతీయ వ్యవసాయ మార్కెట్, తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనిత నాయక్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

'వడ్డెరులను ప్రభుత్వం ఆదుకోవాలి'



నవతెలంగాణ-హయత్‌నగర్

వడ్డెర కులస్తులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎత్తిరీ భీం రాజు కోరారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని రంగనాయకుల గుట్టలో అనారోగ్యంతో మరణించిన శేఖర్ కుటుంబానికి తన వంతుగా గురువారం రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా ఇప్పటికీ వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతున్నారు. ఆయన వెంట వడ్డెర సంఘం నాయకులు రాపని కుమార్, భీమా సేన, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ద్రోహులు నివాళులర్పిస్తుంటే..

క్షోభిస్తున్న అమరుల ఆత్మ

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

ఉద్యమ ద్రోహులు, కేవలం నోట్ల కట్టలతో పదవులు పొందిన వారు నేడు తెలంగాణ అమరుల స్థూపాలకు నివాళులు అర్పిస్తుంటే.. అమరుల ఆత్మ క్షోభకు గురవుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని పక్కకు పెట్టి.. దశాబ్ది ఉత్సవాల పేరుతో స్థానిక సంస్థల నిధులను దుర్వినియోగం చేస్తున్న తీరుకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో దశాబ్ది దగా పేరుతో 10 తలల కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబం తప్పా.. రాష్ట్రంలోని ఏ ఒక్క కుటుంబం కూడా అభివృద్ధి చెందలేదన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కరదర్శి కొత్త కిశోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కరదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్, మాజీ ఉపసర్పంచ్ బాలరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

తుర్కయాంజల్ కట్ట మైసమ్మకు తొలి బోనం



నవతెలంగాణ-తుర్కయాంజల్

తుర్కయాంజల్ మున్సిపాలిటీ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాస తొలి బోనాన్ని తుర్కయాంజల్ కట్టమైసమ్మ ఆలయంలోని దేవతకు గురువారం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కామిశెట్టి కృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్లేష్‌లు మాట్లాడుతూ వండిన పదార్థాలు మట్టి కుండలో పెట్టి.. అమ్మవారికి సమర్పించడం ఆచారమని కృతయుగం నుండి నేటి వరకు వస్తున్న ఆనవాయితీ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి కామిశెట్టి యాదగిరి, మల్లేష్, అశోక్ కుమార్, శ్రీశైలం, రవిదాసు, ఆనంద్ రామకృష్ణ సంఘ సభ్యులు కామిశెట్టి దాసు, కాని శెట్టి సాంబయ్య, కామిశెట్టి రవి, శ్రీను పాల్గొన్నారు.

'అమరుల త్యాగాలు చిరస్మరణీయం'



నవ తెలంగాణ- చైతన్యపురి

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం చేసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఎన్టీఆర్ నగర్‌లో అమరవీరుల చిత్రపటానికి నగేష్, నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద శర్మలు పూలమాలలు వేసి నివాళులర్పించి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరవీరుల గుర్తుగా ట్యాంక్ బండ్ దగ్గర అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రామాచారి, గొడుగు శ్రీనివాస్, సాజిద్, మాజీ చైర్మన్ రామ్ నర్సింహ గౌడ్, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర శ్రీనివాస్, యుగంధర్ శర్మ, వెంకటేష్ గౌడ్, జగన్, శ్రీరాములు, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, రమేష్ కురుమ, వల్లూరు రమేష్, శ్రీనివాస్ గుప్తా, నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, మాధవి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-ఉప్పల్

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ కోరారు. రామాంతపూర్‌లో గురువారం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రామాంతపూర్‌లో గుర్తింపులేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచ్చలవిడిగా బుక్స్, యూనిఫామ్స్ టై, బెల్టులు అమ్ముతున్న కార్పొరేటర్ విద్యాసంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉప్పల్ జోన్ కార్యదర్శి మణికంఠ, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీను, శివ, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముగింపు కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో అమరుల సంస్మరణం సందర్భంగా గురువారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం నుంచి సెక్రటేరియట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.



దీంట్లో ఎల్బీనగర్ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, ఉద్యమ కారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఎల్బీనగర్

'సీఎం కేసీఆర్ వైఫల్యాలను ఎండగట్టాలి'



నవతెలంగాణ - హస్తినాపురం

సీఎం కేసీఆర్ వైఫల్యాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నిరసనలకు పిలుపునిచ్చిందని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తు న్న మోసాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో వారిని ఎక్కడిక్కడే అరెస్టులు చేయడం దుర్మార్గమని అన్నారు. అంతేకాదు ఈ ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ పార్టీ.. ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

- చైర్ పర్సన్ అనూరాధ రాంరెడ్డి



నవతెలంగాణ-తుర్కయాంజల్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలు మరువలేనివని.. వారి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనూరాధ రాంరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రగన్నగూడ వార్డ్ కార్యాలయంలో గురువారం దశాబ్ది ఉత్సావాల చివరి రోజున నిర్వహించిన అమరుల సంస్మరణ సభలో చైర్ పర్సన్ పాల్గొని అమరులకు నివాళులర్పించారు. అనంతరం పురపాలికలో కొత్తగా కొనుగోలు చేసిన ఫాగింగ్ ఆటోలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సాబెర్ అలీ, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు వ్యతిరేకంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నాదర్ గుల్ గ్రామంలో మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, టీపీసీసీ సెక్రెటరీ ఎల్మేటి అమరేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం..దశాబ్ది ఉత్సవాల పేరుతో వందల కోట్లాది రూపాయాల ప్రజా ధనాన్ని వృథా చేస్తుందని ఆరోపించారు. అనంతరం బాలాపూర్ మండల తహసీల్దార్ జనార్ధన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్లు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

'మెట్టు కుటుంబీకులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదు'



నవతెలంగాణ-ఘట్కేసర్

మండలంలోని కొర్రెముల సర్వే నెంబర్ 334, 335, 337, 338, 339, 340లో ఉన్న భూమిని కబ్జా చేసినట్లు మెట్టు ఆంజనేయులు, మెట్టు బాలకృష్ణ, మెట్టు శ్రీశైలం, మెట్టు హరికృష్ణ మెట్టు అఖిల, మెట్టు శివకృష్ణ, ఎస్ సత్యనారాయణలు చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని జేకే ఫంక్షన్ హాల్ యజమాని జడిగా రమేష్ అన్నారు. కొర్రెముల జేకే ఫంక్షన్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ సర్వే నంబర్లలో ఉన్న భూమిని అన్ని డాక్యుమెంట్తో కొనుగోలు చేసినట్లు నా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని చెప్పారు. మెట్టు ఆంజనేయులు తండ్రి మెట్టు వెంకయ్యకు ఇద్దరు భార్యలు ఉన్నారని.. పెద్ద భార్యకు ముగ్గురు కూతుళ్లు, చిన్న భార్యకు కుమారుడు ఆంజనేయులు అని చెప్పారు. ఆంజనేయులు భూమి ఔటర్ రింగ్ రోడ్‌లో పోయిందని, మిగతా వాళ్ల భూములన్నీ సాక్షాధారాలతో కొన్నట్లు నా దగ్గర అన్ని డాక్యుమెంట్స్ ఉన్నాయని వివరించారు. అందుకు బహిరంగంగా సాక్షాదారులను ప్రవేశపెట్టనికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు.ఆంజనేయులకు ఈ సర్వే నంబర్లలో సెంటు భూమి కూడా లేదని, మిగతా వాళ్ళ భూమి వారు సర్వే చేయించుకొని హద్దులు నాటుకోవాలని సూచించారు. మెట్టు ఆంజనేయులుకు నహీం అనుచరుడు భువనగిరి ప్రాంతానికి చెందిన సత్తయ్య అండగా ఉంటూ.. నాకు ఫోన్ చేసి భయభ్రాంతులకు చేస్తూ, నన్ను కిడ్నాప్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రమేష్ కోరారు.

'సేవ, సుపరిపాలన మోడీతోనే సాధ్యం'



నవతెలంగాణ సంతోష్‌నగర్

సేవ, సుపరిపాలన ప్రధాని మోడీతోనే సాధ్యం అని కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి అన్నారు. గురువారం యాకుత్ పుర నియోజకవర్గం, ఐ ఎస్ సదన్ డివిజన్ లో గిరిధర్ రెడ్డి శక్తి కేంద్రంలోబూత్ నెంబర్ 283, 284 లో 9 ఏండ్లలో ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన 'సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం'పై అవగాహన కల్పించేందుకు గురువారం కార్పొరేటర్ ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సీనియర్ నేత మన్నె శ్రీనివాస్, అధికార ప్రతినిధి భాగ్యనగర్ జిల్లా వీరేందర్ బాబు, రాష్ట్ర నాయకురాలు రేణుక ముదిరాజ్ , భాగ్యనగర్ జిల్లా నాయకురాలు రమాదేవి, ఐఎస్ సదన్ డివిజన్ ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

'ఉత్సవాల పేరుతో నిధులు దుర్వినియోగం '

నవతెలంగాణ-ఉప్పల్

దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు గురువారం కేసీఆర్ దశాబ్ది దగా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హబ్సిగూడ చౌరస్తా లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిరసన కార్యక్రమం, దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రతిసారి ఎలక్షన్ల తరుణంలో మళ్లీ ఏవో కొత్త పథకాలను ప్రవేశ పెడుతూ ప్రజలను మభ్యపెట్టి.. మాయ చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ, ఉప్పల్ నియోజకవర్గం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శాంబుల శ్రీకాంత్ గౌడ్, టీపీసీసీ మైనారిటీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్ పాల్గొన్నారు.





చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ఆధ్వర్యంలో గురువారం అమరవీరుల స్థూపం ఆవిష్కరణకు బయలు దేరిన చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు.

నవతెలంగాణ ఉప్పల్

'కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

నవతెలంగాణ-బడంగ్‌ట్

కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రజా మహా సంపర్క అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ తెలిపారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని 9వ డివిజన్ లో గురువారం కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలతో కలిసి పాదయాత్ర చేస్తూ ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తర్వాత స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

జంతు శాస్త్రంలో శ్రీనివాస్ రెడ్డికి డాక్టరేట్



నవతెలంగాణ-హయత్ నగర్

జంతు శాస్త్రంలో హయత్ నగర్ డిగ్రీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, వైస్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డికి ఉస్మానియా డాక్టరేట్ పట్టా పొందినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ జ్యోత్స్న ప్రభ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి జంతు శాస్త్రంలో సరోజిని నాయుడు వనితా మహా విద్యాలయంకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ కొండా సత్యా పరమేశ్వర పర్యవేక్షణలో కంపారిటివ్ స్టడీస్ ఆన్ ఫిజికో కెమికల్ పారామీటర్స్ అండ్ ఇక్తియోఫానా ఆఫ్ త్రి మైనర్ రెజర్వేయర్స్ ఇన్ నాగర్ కర్నూలు అండ్ వనపర్తి డిక్ట్రిక్స్ ఇన్ ఇండియా, 'ఇండియా' అనే అంశంపై పీ హెచ్ డీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పరిశోధనలో భాగంగా జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో పరిశోధనా పత్రాలు కూడా ప్రచురించినట్లు చెప్పారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డిని తోటి అధ్యాపకులు అభినందించారు.

నవతెలంగాణ
హైదరాబాద్
శుక్రవారం 23 జూన్ 2023

మహేంద్ర హిల్స్ డీపీఎస్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



నవతెలంగాణ-కంటోన్మెంట్

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహేంద్ర హిల్స్ ఢిల్లీ స్కూల్, హిల్స్ విద్యార్థులు, సిబ్బంది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ నందితా సుంకర జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపాల్ సుధా మాట్లాడుతూ యోగా విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఆనందం, ఆత్రుతతో వర్చువల్ మోడ్ ద్వారా లైవ్ లో ఇషా ఫౌండేషన్ తో పాటు ప్రాణాయామంలో విద్యార్థులు పాల్గొనడంతో వేడుక ముగిసింది.

బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్స్‌ను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ-నాగోల్

రంగారెడ్డి జిల్లాలోని నందిగామ మండలంలోని కన్హ శాంతి వనంలో రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ స్టేట్ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్- 2023 మెన్ అండ్ ఉమెన్ నేషనల్ సెలక్షన్ ఛాంపియన్ షిప్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పుల్లెల గోపీచంద్, రిటైర్డ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఏపీ ఎల్వీ సుబ్రహ్మణ్యంలతో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, ఉప్పల్ ఫౌండేషన్ చైర్మెన్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్తా కలిసి పాల్గొని ప్రారంభించారు. ఈ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్ -2023 పోటీలు జూన్ 22 నుండి జూన్ 24 వరకు నిర్వహించనున్నారు. ఫైనల్ మ్యాచ్ 24న జరుగుతుందన్నారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా పుల్లెల గోపీచంద్ , వైస్ చైర్మెన్ గా ఉప్పల శ్రీనివాస్ గుప్త లు వ్యవహరిస్తున్నారు.

సమైక్య పాలనలో ఉద్యోగులకు అన్యాయం



- స్వరాష్ట్రంలో ఉద్యోగులు సంతోషంగా ఉన్నారు : వక్తలు
- టీఎన్జీవో అధ్వర్యంలో ఘనంగా ధూంధాం కార్యక్రమం
- 25 మంది ఉద్యమకారులకు సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగుల ధూంధాం కార్యక్రమం నాంపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి దాసోజు శ్రావణ్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి, నాలుగోతరగతి ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి దాసోజు శ్రావణ్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్‌లు మాట్లాడుతూ ఒకప్పుడు సమైక్య పాలనలో తెలంగాణ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, సమైక్య పాలకులు తెలంగాణ ఉద్యోగులను అణచివేశారనిపేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు అన్ని రకాలుగా న్యాయం జరిగిందని, అందరూ సంతోషంగా ఉన్నారని వారు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గుర్తుచేశారు. టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటుందని, తమ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవడానికి తాము ప్రయత్నం చేస్తామని తెలిపారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని, ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి పేరు తీసుకురావడానికి తమవంతు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ తొమ్మిదేండ్లలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను పేదలకు అందేలా ఉద్యోగులు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. ఉద్యోగుల కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని, అవన్నీ విజయవంతమయ్యాయని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ఉద్యోగుల కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టడానికి తాను కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 25 మంది ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను సన్మానించారు. హైదరాబాద్ జిల్లాలోని(58) యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులకు ప్రత్యేక మెమొంటో అందజేసి సన్మానించారు. ఈ ధూంధాంలో భాగంగా ఆట, పాటలతో కళాకారులు ఉద్యోగులను అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, కోశాధికారి బాలరాజ్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, నరేష్ కుమార్, హరిబాబు, ఖాలీద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, శంకర్, సుజాత, గీతాసింగ్, శ్రీధర్ నాయుడు, ముఖీమ్ ఖురేషి, గెజిటెడ్ అధికారి వెంకట్ రెడ్డి, మాజీ సభ్యులు జానకి, సిహెచ్.వెంకటేష్, ప్రభాకర్, దేవేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 2వేల మంది ఉద్యోగులు వచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం వచ్చిన అతిథులకు, ఉద్యోగులకు తెలంగాణ భోజనాలు ఏర్పాటు చేశారు.

స్కూల్ ఇన్నోవేషన్ పోటీలో జిల్లాకు మూడో బహుమతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ రాష్ట్ర స్థాయి పోటీలో హైదరాబాద్ జిల్లాకు మూడవ బహుమతి లభించింది. టీఎస్ఐసీ, యూనిసెఫ్, ఇంక్విలాబ్ ఫౌండేషన్, వై-హబ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ రాష్ట్రస్థాయి పోటీలో 33 జిల్లాల నుంచి 72 ఐడియాలు సెలెక్టయ్యాయి. ఇందులో హైదరాబాద్ జిల్లా నుంచి గీతాంజలి విద్యాలయ స్కూల్ సైదాబాద్ మండల్ ఎమర్జెన్సీ మెడిసిన్



వెండింగ్ మెషిన్ ఐడియాకు మూడవ స్థానం లభించింది. జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్ రావ్, గైడ్ టీచర్ బి. మాధవి, భవ్యశ్రీ, హరిణి పాల్గొన్నారు. తెలంగాణ ఐటీ కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్, టీఎస్ఐసీ సీఈవో డాక్టర్ శాంత తౌటమ్ చేతులమీదుగా బహుమతి ప్రదానం చేశారు. రాష్ట్రస్థాయిలో 95శాతం స్టూడెంట్ రిజిస్ట్రేషన్, ఐడియా సబ్మిషన్ చేసినందుకుగాను జిల్లా సైన్స్ అధికారి సి.ధర్మేందర్ రావ్‌ను విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఐఏఎస్ బహుమతి అందజేసి అభినందించారు.

శ్రీక ఈవెంట్స్ సంగీత నత్య వాయిద్య సమ్మేళనం శ్రావ్యం కను విందు

నవతెలంగాణ-కల్చరల్



సుమారు పది ఘంటల పాటు నత్యాలతో శాస్త్రీయ సంగీతం, వాయిద్య గోష్ఠి తో ప్రేక్షకులకు కను విందు చేశారు.. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై శ్రీక ఈవెంట్స్ శ్రీ రాగ వల్లరి వార్షికోత్సవం పండుగ వాతావరణంలో జరిగింది. జయదేవుని అష్ట పది కీర్తనలను నర్తకీ మణులు అద్భుతంగా ప్రదర్శించి గాన సభ ను నవ రస భరతం చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు డాక్టర్ ఎస్. పీ.భారతి పాల్గొని కళాకారులను సత్కరించి మాట్లాడారు. సంగీతం నత్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు శిక్షణ ఇప్పిస్తే వారు చదువులో ఒత్తిడి కి గురి కారని, ఆత్మ విశ్వాసం కలుగు తుందని అన్నారు. శ్రీక ఈవెంట్స్ ఉన్నత ఆశయం తో ప్రతిభావంత కళా కారులను ప్రోత్సహిస్తోందని అన్నారు. ప్రముఖ సంగీత గాయని డాక్టర్ రమాప్రభ మాట్లాడుతూ నత్యం, గీతం, గానం కలిస్తే భారతీయ కళలు అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్ట్రార్ డాక్టర్ సుదర్శన్ సింగ్ అధ్యక్షత వహించిన సభలో సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ, సంగీత దర్శకుడు ఆత్రేయ , బి. జె.పీ.నాయకుడు వంశీ కష్ణ పాల్గొన్న సభలో సంస్థ స్థాపకులు ఉదయ శ్రీ, చంద్ర రేఖ లు మాట్లాడుతూ తమ సంస్థ ఆన్‌లైన్‌లోనూ, కరోనా సమయంలోనూ కార్యక్రమాలు చేశామని తెలిపారు. గురువులు అహల్య, శైలజ, లలిత వినోద్, నరసింహ ప్రసాద్ లను సత్కరించారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : రాగిడి

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేస్తున్నట్లు కాంగ్రెస్ నేత రాగిడి. లక్ష్మారెడ్డి చెప్పారు. గురువారం హబ్సిగూడ చౌరస్తాలో దశాబ్ది దగా నిరసన కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో అన్నట్లు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కేసీఆర్ దశాబ్ది దగా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హబ్సిగూడ చౌరస్తా వద్ద వందలాది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిరసన కార్యక్రమం నిర్వహించి ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం లక్ష్మారెడ్డిని అరెస్టు చేసి ఉస్మానియా పోలీసులు పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేస్తూ ప్రభుత్వ ధనాన్ని తమ సొంత పార్టీ ప్రచారానికి నిధులు దుర్వినియోగం చేస్తున్నాయని, ఇప్పటివరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రతిసారి ఎలక్షన్ల ఉన్న తరుణంలో మళ్లీ ఏవో కొత్త పథకాలు పెడుతూ ప్రజలని మభ్యపెట్టి మాయ చేసి పథకాలు అందకుండా చేయడం వారి నైజం అన్నారు. అనంతరం కాప్రా తహసీల్దార్‌కి మెమోరాండంను అందజేశారు. కార్యక్రమంలో టిపిసిసి సెక్రెటరీ, ఉప్పల్ నియోజకవర్గం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శాంబుల శ్రీకాంత్ గౌడ్, టిపిసిసి మైనారిటీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మేడల మల్లికార్జున్ గౌడ్, హబ్సిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలేరు జె నవీన్, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, మల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ వంగేటి సంజీవరెడ్డి, పాల్గొన్నారు.



దశాబ్ది పేరుతో దండుకుంటున్నారు

టీపీసీసీ విజయరెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము దశాబ్ది ఉత్సవాల పేరిట 10 పథకాలు అమలు చేయని కేసీఆర్ అధికారికంగా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజల సొమ్ముతో సొంత పార్టీ ప్రచారం చేసుకుంటున్నరని ఆరోపించారు. కేసీఆర్ దిష్టిబొమ్మను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కార్పొరేటర్ పి విజయ రెడ్డి డివిజన్ ఆధ్వర్యంలో నారాయణగూడ చౌరస్తా ప్రాంతంలో దహనం చేశారు.

30 నుంచి సీపీజీఈటీ ప్రవేశ పరీక్షలు.. ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యా ల యం ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప లు యూనివర్సిటీల్లో పీజీ కోర్సు ల్లో ప్రవేశాలకు గాను నిర్వ హించే "కామన్ పోస్ట్ గ్రాడ్యు యేషన్ ఎంట్రెన్స్ టెస్ట్" (సీపీజీ ఈటీ-2023 - 2024) ప్రవేశ పరీక్షలు ఈ నెల 30 నుం డి జులై 10 వరకు నిర్వహించనున్నట్లు కన్వీనర్ ప్రొ.ఐనవోలు పాండురంగారెడ్డి పేర్కొన్నారు. మొత్తం 50 కోర్సుల్లో గాను ఇప్పటి వరకు 69,498 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, వీరు 25 నుండి ఓయూ వెబ్‌సైట్ ద్వారా తమ హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా 30 సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు నిత్యం 3 షేషన్స్ ఉదయం 9-30 టు 11గం, మధ్యాహ్నం 1-00 నుండి 2-30వరకు, సా. 4-30 నుండి 6గం. వరకు నిర్వహించనున్నారు.

ఓయూ పీహెచ్డీ విద్యార్థి విష్ణుకు పాము కాటు

నిలకడగా ఉన్న ఆరోగ్యం, పరామర్శించిన వీసీ,రిజిస్ట్రార్

నవ తెలంగాణ-ఓయూ



ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆర్ట్స్ కళాశాల పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం లో పీహెచ్డీ చేస్తు ఓయూ ఎన్ఆర్ఎస్ వసతి గృహంలో, రూమ్ 23లో ఉంటున్న బెగరి.విష్ణు బుధవారం రాత్రి ఆహారం తీసుకొని వసతి గృహానికి వస్తున్న సమయంలో హాస్టల్‌కు వస్తున్న సమయంలో కట్ల పాము కరిచింది. దీనితో సహ విద్యార్థులు విష్ణును గాంధీ ఆస్పత్రికి తరలించారు.పాము కాటుకు గురై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఓయూ విద్యార్థి విష్ణు ను గురువారం ఉదయం ఓయూ వీసీ ప్రొ.రవీందర్ పరామర్శించారు. రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ, చీఫ్ వార్డెన్ డాక్టర్ కొరైమాల శ్రీనివాస్ తో కలిసి గాంధీ వైద్యులను అడిగి విష్ణు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. విష్ణు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు చెప్పారని అన్నారు. అధికా రులు ఎలాంటి ప్రమాదం జరగక ముందే పాముల నియంత్రణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గురువారం ఉదయం కూడా ఇదే హాస్టల్ లోపామును చూసి విద్యార్థులు తీవ్రమైన భయభ్రాంతులకు గురయ్యారు.

రూబీ స్టీవెన్ సన్‌కు టీఎన్జీవో నేతల ఘన సన్మానం



నవతెలంగాణ- అంబర్‌పేట:

తెలంగాణ ఉద్యమంలో అం బర్‌పేట నియోజక వర్గంలో ముఖ్య పాత్ర పోషిం చిన అంబర్‌పేట నియో జక వర్గం టీజేఏసీ కన్వీనర్ రూబీ స్టీవెన్ సన్‌కు తెలంగాణ ఎన్జీవో నేతలు ఘనంగా సన్మానించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు వేడుకలలో భాగంగా హైదరాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు ముజీబ్ హుసేని ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు గురువారం టీఎన్ జీ ఓ భవనంలో ఘనంగా సన్మానించారు సన్మానంలో భాగంగా నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన రూబీ స్టీవెన్ సన్ ను తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయ్యా చిత్తం శ్రీధర్ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ ప్రధాన కార్యదర్శి జగదీష్ బీఆర్ఎస్ నాయకుడు దాసోజు శ్రవణ్ తదితరులు షాల్ జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు.

పైపై మెరుగులు వద్దు మెరుగైన పాలనే ముద్దు : నోముల

నవతెలంగాణ-ఓయూ:



తెలంగాణ వ్యాప్తంగా "దశాబ్ది దగా" పేరుతో కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేపడుతున్న వేళ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేస్తోందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది దానిలో భాగంగా 10 అంశాలతో కూడిన 10 దిష్టిబొమ్మలను దహనం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు అంజన్‌కుమార్, అనిల్ కుమార్ సారధ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్మండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల ప్రకాష్ రావు ఆదేశాల మేరకు సీతాఫల్మండి చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మని దహనం చేశారు. పైపై మెరుగులు వద్దు మెరుగైన పాలనే ముద్దు కెసిఆర్ డౌన్ డౌన్ అనే నినాదాలు చేశారు. పలువురు కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసి చిలకలగూడ పోలీ స్టేషన్ కు తరలించారు. జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో పార్టీ శ్రేణులను ప్రమర్శించి శాంతియుతంగా చేస్తున్న ధర్నాలో అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గు ,సురేష్ లాల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిషోర్ యాదవ్ ఎం ఆర్ శ్రీనివాస్, అరుణ్ కుమార్ అభిషేక్ ,వేణు గౌడ్ యాది పాల్గొన్నారు.

మెట్ల బావి ఔన్నత్యాన్ని పెంపొందించాలి



నవతెలంగాణ-ఓయూ:

తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా "ఉస్మానియా యూనివర్సిటీలో వారసత్వ మెట్ల బా వుల పునరు ద్ధరణ" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కళాశాల ఆవరణలో ఉన్న పునరుద్ధరించిన మెట్ల బావిని సుందరంగా తీర్చి దిద్దారు.ఈ సందర్భంగా ఓయూ వీసీ ప్రొ. రవిందర్ మెట్ల బావి కోసం పనిచేసిన కల్పనా రమేష్, ఆమె బృంద సభ్యుల కృషిని అభినందించారు. పౌరుల అవసరాలను తీర్చడానికి దిగుడు బావులను ఏర్పాటు చేయడంలో మహలకా బాయి దూరదృష్టి ప్రయత్నాలను ఆయన గుర్తు చేసుకున్నారు. పునరుద్ధరణ పనులకు సహకరించిన ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఓయు రిజిస్ట్రార్ ప్రొ పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి వనరులను ప్రజలు చూసే విధానాన్ని వివరించారు. ఓయూ విస్తీర్ణంలో మొత్తం ఏడు మెట్ల బావులు ఉన్నాయని, పునరుద్ధరణ ద్వారా నీటి వనరుల కోసం తిరిగి వాటిని వినియోగించుకోవాలని అన్నారు. కల్పనా రమేష్, ప్రెజెంటేషన్ చేసి ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ ప్రొ. రవీంద్రనాథ్ మూర్తి, ఈఎంఆర్సీ డైరెక్టర్ ప్రొ. టి. మృ ణాలిని, డాక్టర్ పి. శంకర్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ:ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఎన్నో సంవత్సరాల అలు పెరగని పోరాటాల ద్వారానే రాష్ట్రం సాధించుకున్నామని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపులో భాగంగా గురువారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని సిద్ధార్థ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ హాజరై మలిదశ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన శ్రీకాంత్‌చారికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తొలి, మలి దశ ఉద్యమంలో ఎందరో తమ అసువులను బాసి తెలంగాణ సాధించారని, తెలంగాణ వస్తే ఈ ప్రాంతం అన్ని వర్గాల ప్రజలు బతుకు దెరువు బాగుపడుతుందని ఆశించి ప్రాణాలకు తెగించి పోరాటం సాగించారని అన్నారు. కులమ తాలకు అతీతంగా అన్ని వర్గాలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లవంగు ఆజనేయులు, అమునూరి సతీష్, కారంగుల లింగారావు, రంగు సతీష్ గౌడ్, మల్లేష్ యాదవ్, మహేష్ ముదిరాజ్, తిరుపతి, నాగరాజు, శ్రీనివాస్ గుప్తా, రంగు ఉదయ్ కిరణ్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

అమర జ్యోతి తెలంగాణ అమరుల స్మారకం ప్రారంభోత్స వానికి బైక్ ర్యాలీగా తరలివెళ్లిన గోషామహల్ నియోజకవర్గం బీఆర్ ఎస్ నాయకుడు ఆశిష్ కుమార్ యాదవ్ .కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



అమర జ్యోతి ప్రారంభోత్సవానికి తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

అమర జ్యోతి తెలంగాణ అమరుల స్మారకం ప్రారంభోత్సవానికి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి ర్యాలీగా తరలివెళ్లిన గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి నందకిషోర్ వ్యాస్. ఉద్యమ కారుడు ఆర్వీ మహేందర్ కుమార్. నాయకులు ముత్యాల గోవిందరాజు. గడ్డం శ్రీనివాస్ యాదవ్. నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు మార్గం అశ్విన్ . బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

నగర మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

హైదరాబాద్ నగర మేయర్ మేయర్ గద్వాల విజయలక్ష్మిని ఆమె కార్యాలయంలో కలిసి పూల బొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న జీహెచ్ఎంసీ యుసీడీసీఓలు బావ్‌సింగ్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులు



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ అమరవీరుల "తెలంగాణ అమర వీరులు", తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన వారికి గురువారం ఉదయం ఓయూ ఆర్ట్ కాలేజీ ఎదుట రెండు నిమిషాలు మౌనం పాటిం చారు.ఓయూ వీసీ డీ.రవీందర్,రిజిస్ట్రార్ ప్రొ.పి లక్ష్మీనారాయణ, ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.సి.గణేష్, కళాశాల ప్రిన్సిపల్ ఆర్ట్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విభాగాధిపతులు, విభాగాల్లోని విద్యార్థులు, నాన్ టీచింగ్ సభ్యులు హాజరయ్యారు. ప్రొ.సి.గణేష్ కార్యక్రమాన్ని ప్రారంభించి, అమరవీరుల త్యాగాలకు నివాళు లర్పించాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు.

ముగిసిన హజ్ యాత్రికులకు వ్యాక్సిన్ పంపిణీ

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

హైదరాబాద్ డిఎంఅండ్ హెచ్‌ఓ ఆధ్వర్యంలో చేపట్టిన వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమం కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు వైద్య పరీక్షలు నిర్వహించిన గురువారం వరకు 1950 మందికి వ్యాక్సినేషన్ అందిం చామని కింగ్ కోఠి జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ పద్మజ తెలిపారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ ముగిసింది అని చెప్పారు.

ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవం

వి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

అమరుల ఆశయాలే స్ఫూర్తిగా.. ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలే ఊపిరిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పా లన కొనసా గుతుందని జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు వి.శ్రీనివాసరెడ్డి పేర్కొ న్నారు. గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా టీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిరిగిరి శ్యామ్ కుమార్, రేషం మల్లేష్, నేత శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాంనగర్ చౌరస్తాలో అమరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా మారి ందన్నారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున అమర వీరుల స్మృతి నిర్మించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, భారీ బైక్ ర్యాలీతో ట్యాంక్బండ్ బయలుదేరి వెళ్లారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వ గోపి, చిట్టి శ్యాంసుందర్ ,సిహెచ్. ప్రవర్ధన్ రెడ్డి, సిరిగిరి కిరణ్, కార్తిక్ యాదవ్, సిద్ధిక్, నవీన్ నాయక్, అజ్జు వంశీ తదితరులు పాల్గొన్నారు.

మొట్టమొదటి సారిగా బక్లావా మ్యానుఫ్యాక్చర్ కంపెనీకి ఫుడ్ సేఫ్టీ అవార్డు..

నవతెలంగాణ-బంజారా హిల్స్



బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 3 లోని లీవ్‌ఈవెంట్ ట్రుర్కిష్ రెస్టారెంట్ బక్లవా గార్మెంట్ మ్యాను ఫ్యాక్చర్ కంపెనీకి జర్మనీ దేశం అత్యంత అరుదుగా అందించే ఫుడ్ సేఫ్టీ అవార్డు 2023 సంవత్సరానికి మిఠాయిలో అతి రుచికరమైన కెమికల్ లేని శుద్ధికరమైన తిను పదార్థాలను అందించిన ందుకు ఈ అవార్డు ప్రకటించడం హర్షనీయమని లీవ్‌ఈవెంట్ ట్రుర్కిష్ రెస్టారెంట్ అధినేత ఇంతియాజ్ అలీ సిద్ధికి తెలిపారు.గురువారం ఈ సర్టిఫికెటు రావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రసంగించారు.

చావుకు ఎదురెళ్లి తెలంగాణ సాధించిన ఘనుడు కెసిఆర్

ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవ తెలంగాణ-అడిక్‌మెట్



ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ సాధించిన ఘనుడు కెసిఆర్ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. తెలంగాణ దశాబ్ది వేడకల ముగింపు సందర్భంగా లుంబిని పార్క్ వద్ద అమరవీరుల స్థూపం ప్రారం భోత్సవ సందర్భంగా అడిక్ మెట్ బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లా డుతూ తెలంగాణ దశాబ్ది వేడుకలు ముషీ రాబాద్ నియోజకవర్గంలో అత్యంత ఘనంగా జరిగా యన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే అంధకారంలోకి వస్తుందని, పూర్తిగా సర్వనాశనం అవుతుందని, జల యుద్ధాలు జరుగుతాయని ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ నేతలు చెప్పారన్నారు. కానీ అవన్నీ ఒట్టి అబద్ధాలే అని కెసిఆర్ నిరూపించారు. సిఎంగా కెసిఆర్ అయిన నాటి నుంచి ముందు చూపుతో మంచినీటి, సాగునీటిని అందచేస్తున్నార్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు బంధు, దళిత బంధు, బిసీల్లో కుల వృత్తులకు లక్ష రూపాయల పథకం, కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ తదితర పథకాలను తెచ్చి దేశంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్, కెటిఆర్ కు దక్కుతుందన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకున్నది కూడా కెసిఆరే అని అన్నారు. అనంతరం రాంనగర్ చౌరస్తా నుంచి భారీ బైక్ ర్యాలీ ద్వారా అమరవీరుల స్థూపం ఆవిష్కరణకు తరలివెళ్లారు.

వైన్స్‌పై ఫిర్యాదు..పరిశీలనకు వచ్చిన లోకాయుక్త అధికారులు

నవ తెలంగాణ- జూబ్లీహిల్స్.



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని, బోరబండ సైట్ 3 పెద్దమ్మ నగర్ ప్రధాన రోడ్డుపై గల, సోనీ కాకతీయ వైన్స్ దుకా ణంపై స్థానిక యువకుడు శివ, మహిళలుని వాసాలకు మధ్యలో దేవాలయాలు, పాఠశాలలు, అంగన్వాడి స్కూల్స్ ఉన్నచోట సోనీ కాకతీయ వైన్స్‌కు పర్మిషన్ ఇచ్చారని, ఈ వైన్స్ దుకాణం వలన మందు బాబులు రోడ్డుపై తాగుతున్నారని, రోజు కొట్లాటలు అవుతున్నాయని, మహిళలు స్కూల్ పిల్లలు రోడ్డుపై వెళ్లాలంటే భయపడుతున్నామని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన తెలంగాణ స్టేట్ లోకాయుక్త ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, లోక యుక్త అధికారులు, అదేవిధంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు, సబ్ ఇన్స్‌పెక్టర్ బ్రహ్మచారి పాల్గొని, వైన్స్ పరిసరాలను మూడు వైపులా 100 మీటర్లకు దగ్గరలో ఏమైనా పాఠశాలలు గాని, దేవాలయాలు గాని ఉన్నాయా అని, టేపుతో కొలతలు వేసి పరిశీలించారు. అనంతరం లోకాయుక్త అధికారి మీడియాతో మాట్లాడుతూ, రెండు అంగన్వాడీ కేంద్రాలు మాత్రమే 100 మీటర్లకు దగ్గరలో ఉన్నాయని, దేవాలయాలు, పాఠశాలలు 100 మీటర్లకు దూరంగా ఉన్నాయని వారి నివేదికలో తెలియపరి చారు. అదే విధంగా పరిశీలించిన రిపోర్టును లోకాయుక్త న్యాయమూర్తికి సమర్పిస్తామని, రిపోర్టు పరిశీలించిన అనంతరం వైన్స్ దుకాణం అక్కడి నుండి తొలగించాలా? లేక కొనసాగించాలా? అనే విషయం త్వరలో తెలుస్తుందని లోకాయుక్త అధికారులు, మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

కుటుంబ పాలనపై ప్రజలను చైతన్య పరుస్తాం

ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

నవతెలంగాణ-అడిక్‌మెట్



తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అవినీతి, అక్రమాలు, కుటుంబ పాలనపై ప్రజలను చైతన్య పరుస్తామని బీజేపీ ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్ అన్నారు. గురువారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్ స్వామి వివేకానంద నగర్ బస్తీ స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్‌తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ .9 ఏండ్ల కాలంలో కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరుస్తామని అన్నారు."సబ్ కా సాత్ సబ్ కా వికాస్" పేరుతో కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. కేసీఆర్ తన మాటల గారడీతో ప్రజలకు మాయమాటలు చెప్పి ప్రజలను తిరిగి అయోమయానికి గురి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు వినయ్ కుమార్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నా సాయి చంద్, శ్రీకాంత్,దామోదర్ సత్తి రెడ్డీ, ముత్యాలు,విష్ణు ప్రసాద్,నర్సింహ,భారత్, దొనేటి సత్యం,ఆనంద్ రావు,ప్రకాష్ యాదవ్,యాదగిరి, తులసి, సంతోష్,ప్రశాంత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇటీవల కాలంలో పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ముగ్గురు సబ్ ఇన్స్‌పెక్టర్లకు ఇన్స్‌పెక్టర్లుగా పదోన్నతి లభించినట్లు తెలిపారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో గురువారం విధులు నిర్వహిస్తున్న ఇన్స్‌స్పెక్టర్ హరిచంద్ర రెడ్డికి ఏసీపీగా పదోన్నతి రావడంపై వెస్ట్ జోన్ డీసీపీ జోయల్ డేవిస్ ఐపీఎస్, పంజాగుట్ట, ఏసీపీ మోహన్ కుమార్,ఆయన సహచరులు సిబ్బంది అభినందించారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాంనగర్ చౌరస్తాలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవ తెలంగాణ ముషీరాబాద్



రాంనగర్ చౌరస్తాలో ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తదితరుల కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. బీసీ కుల వృత్తుల వారికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం పేరిట అనేకమంది పేదలు మీ సేవలు తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగడం తప్ప ఉపయోగం ఏమీ లేదన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్ కల్పనా యాదవ్, కాంగ్రెస్ నగర సీనియర్ నాయకులు పాశం అనిల్ కుమార్ యాదవ్, గజ్జల రిషికేశ్వర్, బి బ్లాక్ అధ్యక్షులు అంజి యాదవ్, ముషీరాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంఘపాక వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదు : కె.రవిచారి

నవతెలంగాణ-ముషీరాబాద్

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ కె.రవి చారి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని శివస్థాన్‌పూర్, హరినగర్ వైట్‌హౌస్ హెూటల్ తదితర బస్తీలలో ఇంటింటికి బీజేపీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. సందర్భంగా రవి చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకంలో కేంద్రం వాటా ఉందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం సహకారం లేదనడం బీఆర్ఎస్ పార్టీకి తగదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, తెలంగాణకు కేటాయించిన నిధులను ఇంటింటికి తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ సీనియర్ నాయకులు శేఖర్, మహేష్, రాకేష్ పాల్గొన్నారు.

దేనినైనా సాధించవచ్చుననే నమ్మకం ఉండాలి



బాలకృష్ణ, పి.వి.సిం, శ్రీలీల

నవ తెలంగాణ-బంజారా హిల్స్

ఘనంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ 23 వ వ్యవస్థాపక దినోత్సవాలను పురస్కరించుకుని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14 లోని ఆసుపత్రిలో నూతనంగా దాతల సహకారంతో సరికొత్త (పెట్ సిటి) స్కాన్ యంత్రం, న్యూక్లియర్ ఇమేజింగ్ స్కానింగ్ యంత్రం మరియు రేడియేషన్ చికిత్సకు ఉపయోగించే సరికొత్త లీనియర్ యాక్సిలేటర్ రేడియేషన్ యంత్రాలనూ ప్రముఖ బ్యాడ్మింటన్ కీరకాన్ని పీవీ సింధు చేతుల మీదుగా పెట్‌సిటీ, శ్రీ లీల చేతుల మీదుగా ఎల్‌ఏ3, రేడియేషన్ మెషిన్, ప్రముఖ క్రికెట్ క్రీడాకారిణి ప్రణవీ చంద్ర చేతుల మీదుగా స్పెట్ న్యూక్లియర్ ఇమేజింగ్ స్కానింగ్ మిషను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్వర పేటిక కోల్పోయిన రోగులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించి వారికి ప్రత్యేకంగా సత్కరించి సాధారణ జీవితం గడుపుతూ ఉండాలని ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని తెలిపారు. అనంతరం ప్రముఖ నటుడు ఎమ్మెల్యే ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ, చైర్మన్,అధ్యక్షత వహించగా పద్మ భూషణ్ పి.వి సింధు,అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ప్రణవి చంద్ర, వైస్ కెప్టెన్, హైదరాబాదు మహిళా క్రికెట్ టీం,డాక్టర్ నటి శ్రీ లీల, మాజీ క్రికెటర్ చాముండేశ్వరి నాథ్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జెఎస్ఆర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ముందుగా డా.ఆర్ వి ప్రభాకర రావు, ఆహూతులకు స్వాగతం పలుకుతూ గత 22 సంవత్సరములలో సంస్థ సాధించిన ప్రగతిని వివరించారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ వ్యవస్థాపకత దినోత్సవం ఏటా జరుపుకొనే పండుగ లాంటిదని, క్యాన్సర్ పై అవగాహన లేని పరిస్థితులలో ఎందరో దాతల సహాయ సహకారములతో ఈ హాస్పిటల్ నేడు ఈ స్థాయికి చేరుకొందన్నారు. పి.వి.సింధు మాట్లాడుతూ ఇప్పటి వరకూ మూడు లక్షలకు పైగా క్యాన్సర్ రోగులకు చికిత్స అం దించడం ఎంతో ప్రశంసనీయమని అన్నారు.

తర్వాత సినీ యాక్టర్ శ్రీలీల మాట్లాడుతూ.. బసవతారకం వైద్యుల సేవలు వెలకట్టలేనివని అంటూ అదీ ఒక ట్రస్టు హాస్పిటల్ ఈ స్థాయిలో పని చేయడం ఎంతో సంతోషమన్నారు. చివరగా కార్యక్రమంలో పలువురు దాతలను నందమూరి బాలకృష్ణ సన్మానించారు.వ్యవస్థాపక దినోత్సవ కార్య క్రమం మెడికల్ సూపర్నింటెండెంట్ డా.ఫణి కోటేశ్వరరావు ఓటూప్ థాంక్స్ తెలుపుతూ ముగించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ అసోసియేట్ డైరెక్టర్ యాడ్ లైఫ్ ఇన్‌చార్జి కల్పన రఘునాథ్, 24 సంవత్సరాలు పని చేయడం అభినందనీయం అంటూ వైద్య బృందానికి నర్సింగ్ బృందానికి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

లబ్దిదారులందరికీ డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జీవో 58 కింద దరఖాస్తు చేసుకున్న అందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఖైరతాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ముందు తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, డిప్యూటీ ఎమ్మార్వో కిరణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, 2016-17 లో దరఖాస్తు చేసిన అప్లికేషన్లు అన్ని పరిశీలించి జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలోని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కొల్లూరులో సీఎం ప్రారంభించే డబల్ బెడ్రూమ్ ఇల్లు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వారికి కేటాయించాలి ,జీవో 58 కింద అప్లై చేసిన 1300 మందికి వెంటనే వెరిఫికేషన్ చేసి పట్టాలు ఇవ్వాలన్నారు. లేని యెడల ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రాపర్తి అశోక్, టి. సాయి శేషగిరిరావు, కే. యాదగిరి , ప్రసాద్ నాగేష్, బి సోమేశ్, బాలు, ఎం రాజు, కృష్ణ ,ఏసు సికిందర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వాటర్ ప్లాంట్‌ల తొలగింపులో అధికారుల నిర్లక్ష్యం

- సీజ్ చేసి కేసులు నమోదు చేసినప్పటికి కొనసాగిస్తున్న ప్లాంట్ నిర్వాహ కులపై బస్తీ వాసుల ఆగ్రహం
- పాపిరెడ్డినగర్ వెల్ఫేర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి



నవతెలంగాణ-కూకట్ పల్లి

కూకట్ పల్లి సర్కిల్ పాపిరెడ్డినగర్ బస్తిలో నిబంధనలకు విరుద్ధంగా భూగర్భ జలాలను తోడేస్తూ వాటర్ ప్లాంట్‌లను నిర్వహిస్తున్నారనిబస్తి అధ్యక్షుడు ఉట్ల చంద్రారెడ్డి ఆరోపించారు. స్థానిక ప్రజాప్రతినిధుల ఆదేశాలతో కూకట్ పల్లి మండల అధికారులు సీజ్ చేసిన ప్లాంట్లను తిరిగి కొనసాగిస్తున్న నిర్వాహకులపై చట్ట పరమైన చర్యలు తీసుకొని ప్లాంట్లను మూసివేయాలని డిమాండ్ చేశారు. గురువారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్తీ వాసుల నిర్ణయానికి వ్యతిరేకంగా కొన సాగుతున్న వాటర్ ప్లాంట్లపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇదివరకే కేసు నమోదు కాగా.. వాటర్ ప్లాంట్లను తొలగించాలన్న ఆదేశాలను సైతం ప్లాంట్ల నిర్వాహకులు పట్టించుకోకుండా కొనసాగించడం పట్ల, బస్తీ వాసులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాబట్టి సంబంధిత అధికారులు, స్థానిక పోలీసులు వెంటనే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్లను తక్షణమే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, నాయకులు చల్ల రామకష్ణ రెడ్డి, పేర్ని ధర్మారావు, కష్టారెడ్డి, కనకయ్య, కేశిరెడ్డి, తడకల రాజిరెడ్డి, యాదగిరి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనం వృథా

కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంగల్ రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతూ, ధనం వృధా చేయడం పై కూకట్ పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్, పీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు అన్నారు, కూకట్‌పల్లి బస్ స్టాప్ దగ్గర కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్తామని హామీ ఇచ్చిన పథకాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ తరుపున కూకట్ పల్లి ఎమ్మార్వోకు వినతి పత్రం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు గోపి శెట్టి రాఘవేంద్ర, గుడెపు నాగరాజు, ఎన్ఎస్‌యూఐ స్టేట్ జెనరల్ సెక్రెటరీ సయ్యద్ మిస్బా, సునీల్ యాదవ్, బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ శోభా, రజిత, జ్యోతి, డివిజన్ ప్రెసిడెంట్స్ మేకల రమేష్, తమ్మినేని ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం



- కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు సీఎం కేసీఆర్ దశాబ్ది దగా నిరంకుశ పాలన అంటూ ఉషోదయ టవర్స్ చౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్ మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మంగతాయారుకు వినతి పత్రం అందజేశారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజ కవర్గానికి ఇన్‌చార్జిగా, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం తమవైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు ఆర్భాటంగా నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల వేడుకల పట్ల కాంగ్రెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నదని తెలిపారు. ఈ ప్రభుత్వం చెప్పిన కేజీ నుండి పీజీ ఉచిత నిర్బంధ విద్యా... ఫీజు రీయింబర్స్మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ,దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణమాఫీ ,12 శాతం ముస్లిం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్లు వంటి ఎన్నో పథకాలు అమలు చేయ కుండా ప్రజలను మోసం చేసిందన్నారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని తెలిపారు. ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ , మాజీ మండల అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు సదానందం, కొంపల్లి మున్సిపాల్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మద్దికుంట నవీన్ రెడ్డి బొంగునూరి కిషోర్ రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, ఇరుగు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన నాంపల్లి హైదరాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ వృద్ధుడు అనారోగ్యంతో బాధపడుతూ స్టేషన్ సమీపంలోని సమీపం లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద పడి ఉన్నాడు. ఆ ప్రాంతంలో పర్యవేక్షిస్తుండగా కదలకుండా పడి ఉన్న వృద్ధుని చూసి పరిశీలించగా అప్పటికే మరణించాడు. అతడి వయసు సుమారు 60 నుండి 65 ఏళ్లు ఉంటాయి. మృతదేహాను ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్టు చెప్పారు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



ఇంటర్‌లో ఫెయిల్ అయ్యానని యువతి ఆత్మహత్య



నవతెలంగాణ-బంజారా హిల్స్..

ఇంటర్లో ఫెయిల్ అయ్యానని మనస్తాపంతో యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12 లోని గుడిసెల్లో నివాసముండే పులికొండయ్య కూరగాయల అమ్ముతూ జీవనాన్ని కొనసాగిస్తున్న ఆయన భార్య నివాసాల్లో పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తారు వీరికి 18 సంవత్సరాల కూతురు భూమా మెహబూబా జూనియర్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకుని పరీక్షల్లో ఫెయిల్ అయ్యానని మనస్తాపంతో ఎవరూ లేని సమయంలో గుడిసెలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్ళినప్పుడు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం. మృతి చెందిన యువతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు.


సుభాష్‌నగర్‌లో "మహాజన్ సంపర్క్ అభియాన్"



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన "మహాజ న్ సంపర్క్ అభియాన్" ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా గురువా రం సుభాష్‌నగర్ 130 డివిజన్‌లో నీలిమా స్కూల్ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ అంగడి మల్లేష్, బూత్ ప్రెసిడెంట్‌లతో కలిసి ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేశారు. పత్తి కంఠం బాలరాజు, ప్రేమ్, సుధాకర్ ,కోనేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం



నవతెలంగాణ-మేడ్చల్

బీజేపీ మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మేడ్చల్ మున్సిపాల్టీ పరిధి గిర్మాపూర్ 89,90వ బూత్ అధ్యక్షులు చెల్మ ల అనిల్ రెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని ఎల్లం పేట్ శక్తి కేంద్రంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ పేరుతో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వంగేటి లావణ్య హన్మంత్ రెడ్డి, బీజేపీ మున్సిపాల్టీ అధ్యక్షులు కొండ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బొక్క శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ మున్సిపాలిటీ కిసాన్ మోర్చా అధ్యక్షులు చీర్ల సత్యనారాయణ, గిర్మాపూర్, మాజీ ఉపసర్పంచ్ వంగేటి రవీందర్ రెడ్డి, మున్సిపాల్టీ బీజేపీ నాయకులు బొక్క శ్రీనివాస్ రెడ్డి, బండి విష్ణు గౌడ్, బిక్షపతి,జిల్లా బీజేవైఎం కార్యదర్శి రాఘవ రెడ్డి ఉన్నారు.

పేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

- తెలంగాణ ప్రజాసంఘాల పోరాటవేదిక



నవతెలంగాణ-బంజారా హిల్స్

జీవో 58 ప్రకారం దరఖాస్తు దారులు అందరికీ ఇల్లు రెగ్యులరైజేషన్ చేసి పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ గురువారం బంజారాహిల్స్ లోని షేక్‌పేట్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రామకృష్ణను కలిసి తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక తరపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు 5వ డివైఎఫ్ఐ కెవిపిఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచి దశాబ్ది ఉత్సవాలు చేసుకుంటున్న తరుణంలో అనేకమంది ప్రజలకు ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో వద్దన్న వరాలు కురిపిస్తున్నారని అన్నారు. పేదల పక్షాన ఆలోచించి జీవో నెంబర్ 58 ప్రకారం దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇంటి స్థలం రెగ్యులరైజేషన్ చేసి పట్టాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నట్లు పేర్కొన్నారు. లేదా అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూంలో కేటాయించి వారికి న్యాయం చేయాలని గూడు లేని పేదలకు గూడు కల్పించే మార్గం ప్రభుత్వమే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం తరపున ఖైరతాబాద్ జోన్ కమిటీ అధ్యక్షులు కిరణ్ కె రాములు సుదర్శన్ కొండలరావు నర్సింలు సాయి, ఖైరతాబాద్ జోన్ ఐద్వా అధ్యక్షురాలు మాధవి, డివైఎఫ్ఐ నాయకులు మహేందర్ కెవిపిఎస్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల దగా అంటూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎల్ బి నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మల్ రెడ్డి రాం రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

నవతెలంగాణ-ఎల్‌బీ నగర్



తులసి రామ్ నగర్ (లంక)లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం



పాల్గొన్న కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్ లంక బస్తీలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రోగ్రాం ను నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి హాజరయ్యా రు. పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, మాజీ కార్పొరేటర్ బి. వెంకటరెడ్డి, పార్టీ సెంట్రల్ జిల్లా సెక్రెటరీ కత్తుల సుదర్శన్ రావు, డివిజన్ కన్వీనర్ ఎం రవీందర్ గౌడ్ తదితరులతో కలిసి కిషన్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల కాలంలో చేపట్టిన విజయాలు అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ప్రతి బూతులో 100 మందిని కలిసి బీజేపీ పార్టీని మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరులను నెత్తిమీద పెట్టుకొని పూజిస్తాం

- ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ-అంబర్‌పేట

అమరవీరులను తలమీద పెట్టుకొని పూజించుకునే గొప్ప సంస్కృతి మనదని.. అవమానించే సంస్కృతి కాదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైదరాబాద్ అబిడ్స్ భారత జాగతి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన తెలంగాణ సాహితీ సభల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ కార్యక్రమం ప్రారంభించినా.. కొందరు సమైక్యవాదులు విష ప్రచారం చేయడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరుల త్యాగాలు మరువలేనివని.. వారిని గుండెల్లో పెట్టుకుని గౌరవించుకుంటామని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. తెలంగాణ పేద రాష్ట్రం కాదని.. స్వరాష్ట్ర సాధనతో సామాజిక, ఆర్థిక, రాజకీయ ముఖచిత్రం మారిందన్నారు. అభివద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపడుతున్నా.. కొందరికి ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. అటువంటి వారు ఇకనైనా మారాలని సూచించారు. దుష్ప్రచారం చేసే వారు మన జ్యోతులు కాదని.. వారు ఏ జ్యోతులో అందరికీ తెలుసు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర చరిత్రలో ఇవాళ సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రను.. భారతదేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తామన్నారు.బౌద్ధం, జైనం మీద పుస్తకాలు తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరి గౌరీ శంకర్, దేశపతి శ్రీనివాస్, అనిశెట్టి రజిత, జితేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

అమర జ్యోతి తెలంగాణ అమరుల స్మారకం ప్రారంభోత్సవానికి బయలుదేరుతూ గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపం వద్ద ఎమ్మెల్సీ కవిత. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఉద్యమకారుడు ఆర్వి మహేందర్ కుమార్. మాజీ కార్పొరేటర్ మమత సంతోష్ గుప్తా. సంతోష్ గుప్తా. నివాళులు అర్పించిన అనంతరం అమర జ్యోతి వద్దకు తరలి వెళ్లారు

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



వల్లాల రవి యాదవ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడిన ఉద్యమకారుడు ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడకు చెందిన ఉద్యమకారుడు వల్లాల రవియాదవ్‌ను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువనాయకులు ముఠా జైసింహ శాలువాతో సన్మానించారు.

అమరవీరుల త్యాగఫలమే నేటి తెలంగాణ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం మౌలాలి డివిజన్ పరిధిలోని హెచ్‌బీ కాలనీ చౌరస్తాలో ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ చేసి, అమర వీరుల స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రాముయాదవ్, మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు బద్దం పరశురాం రెడ్డి, భాగ్యనంద్ రావు, అమీనుద్దిన్, సతీష్ కుమార్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-కంటోన్మెంట్



తెలంగాణ ఖనిజ సంపద కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్ ఆధ్వర్యంలో ముమరంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. నాలుగో రోజు గురువారం కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలోని పికెట్ బోయిన్‌పల్లి బాపూజీ నగర్ తిరుమలగిరి లాల్ బజార్ ప్రాంతాల్లో ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోని, సాయి, ఉమేష్, రామారావు, సాయి కిరణ్, చోటు, తదితరులు పాల్గొన్నారు.



స్కూల్స్ గేమ్స్ కరాటే పోటీలకు సెంట్ థెరిసా స్కూల్ నుంచి అండర్ 16 విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్ గెలుపొందిన కురునెల్లి సలొమి. తెలంగాణ రీజినల్స్ స్పోర్ట్స్ గేమ్స్ కరాటే చాంపియన్ షిప్, కోటి, సెంట్ జార్జ్ స్కూల్‌లో జరిగినవి. గెలుపొందిన సలోమిని అభినందిస్తున్న మాష్టర్ విజయ్, మాస్టర్ షరీఫ్, సీనియర్ మాస్టార్ రవీంద్ర. సెంట్ థెరిస్సా ప్రిన్స్ ఫాల్ రోస్మన్ మాత్యు, పిటి మాష్టర్ సయాన్, కరాటే మాష్టర్ కంటే సత్య శంకర్ అభినందనలు తెలిపారు. **నవతెలంగాణ-కాప్రా**

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-బేగంపేట్



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చిస్తూ, ప్రజాధనం వృధా చేస్తూ, పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడాన్ని నిరసిస్తూ టీపీసీసీ పిలుపు మేరకు గురువారం సనత్‌నగర్ నియోజకవర్గంలోని సిటీ లైట్ హోటల్ వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ నాయకులు డి.నాగేందర్ రాజ్ ఆధ్వర్యంలో దగా దశాబ్దికి రావణ వధ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ రాజీవ్ గాంధీ క్విజ్ కంపిటేషన్ ఇన్‌చార్జి కాల్వ సుజాత, చిరంజీవి, చంద్రశేఖర్, సురేష్, ఆశిష్, శివసింగ్, జయంత్, వాజిద్, ఇలాష, రజిని, మనిమాల, మనీషా, సునీత, హరికృష్ణ, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద రథోత్సవం ప్రారంభించిన మం త్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. ఈవో అన్నపూర్ణ, మాజీ కార్పొరేటర్ శేషు కుమారి. పూజలు నిర్వహించి రథాన్ని లాగారు. **నవతెలంగాణ-బేగంపేట**

అమరవీరులకు ఘన నివాళి

నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

రాష్ట్ర సాధనలో అమరులైన వారి త్యాగాలు మరువలేనివి అని డీఆర్‌ఓ లింగ్యా నాయక్, కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ అన్నారు. కీసర, నాగారం, దమ్మాయిగూడలో అమరవీరులకు నివాళులు అర్పించారు.



కీసరలో అమర వీరులకు నివాళులు అర్పిస్తున్న డీఆర్‌ఓ లింగ్యా నాయక్, ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ, కీసర సర్పంచ్ నాయకపు మాధురి పాల్గొన్నారు.

దమ్మాయిగూడలో అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న చైర్ పర్సన్ వసూపతి ప్రణీత, కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్‌లు, కో-ఆప్షన్ సభ్యుడు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ పంచాయతీ సభ్యుడు చిన్నంరాజు సాయినాథ్.

నాగారంలో అమర వీరుల స్థూపనికి నివాళులు



అర్పిస్తున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కమిషనర్ వాణి రెడ్డి, వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ : పోరాడి సాధించుకున్న తెలంగాణలో అమరుల త్యాగం మరువలేనిదనీ, సీఎం కేసీఆర్



సారథ్యంలో బంగారు తెలంగాణ సాధ్యమైందని



మేయర్ మేకల కావ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కావ్య అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించి తెలంగాణ అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆర్వో ప్రభాకర్‌యాదవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కాప్రా : రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముగింపు రోజు అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మీర్‌పేట హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర సాధనలో కేసీఆర్ పట్టుదల, స్ఫూర్తి, అమరుల ప్రాణ త్యాగాలు లాంటి విషయాలు బోధించి విద్యార్థులతో కలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసి ప్రాణ



త్యాగాలు చేసిన అమరులను స్మరిస్తూ, వినమ్ర శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.

కాప్రా : అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్లపల్లి డివిజన్‌కి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు, కళాకారుడు, కడింగుల రాంనర్సయ్యను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళి అర్పించిన మాజీ మేయర్ బొంతు రామ్మోహన్. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ : అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఖనిజ సంపద కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్ గురువారం రసూల పుర వాసి, తెలంగాణ అమరవీరుడు కృష్ణకాంత్‌కు నివాళులర్పించారు. 200 బైక్‌లతో ర్యాలీగా వెళ్లి కృష్ణకాంత్ కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు



సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్, చంద్రకాంత్, మోని, రఘు, సాయి, ఫహీం, పరమేష్, శ్రీనివాస్, బబ్లు, ప్రేమ్, యూనస్, తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ : అమరవీరుల సంస్కరణ దినోత్సవార్ని పురస్కరించుకుని గురువారం తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నగేష్ క్లాక్ టవర్ వద్ద ఉన్న



అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసింహం ముదిరాజ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



అమరవీరుల స్మారక చిహ్నం ప్రారంభోత్సవానికి తరలిన నాయకులు

నవతెలంగాణ-కాప్రా



ఎస్‌రావు నగర్ గ్రౌండ్ నుంచి తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం ప్రారంభోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పరేటర్ పావని మనిపాపల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు,



కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్ : రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఎం కేసీఆర్ ప్రారంభించిన అమరవీరుల స్మారక చిహ్నం ఆవిష్కరణ కార్యక్రమానికి అల్వాల్, వెంకటాపురం, మచ్చబొల్లారం డివిజన్ల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలి వెళ్ళారు. ముత్యాలమ్మ గుడి నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, రాజ్ జితేంద్రనాథ్, ప్రేమ్ కుమార్, రాము యాదవ్, అల్వాల్ సర్కిల్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, బద్దం పరుశురాం రెడ్డి, రంపే చంద్రమౌళి, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, శ్రీశైలం యాదవ్, మోసిన్, కామేశ్వరి, సులోచన పాల్గొన్నారు.

టీపీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చిలికోటి మాణిక్య రఘు కుమార్

నవతెలంగాణ-కాప్రా



తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా చిలికోటి మాణిక్య రఘుకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సింగారం ప్రేమ్ కుమార్ నియామక పత్రం అందజేశారు. పేద విద్యార్థులు, అనాథలు, వితంతువుల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఆయనకు ఈ పదవిని అప్పగించినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాణిక్య రఘుకుమార్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఈ పదవిని అప్పగించిన సంఘం బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తన బాధ్యతను మరింతగా పెంచిందనీ, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు చేయూతనందిస్తానన్నారు.

బిజినెస్

బైజూస్‌కు గడ్డుకాలం

ఆర్థిక ఫలితాల వెల్లడిలో విఫలం

- వైదొలిగిన డెలాయిట్ ఆడిటర్లు
- ముగ్గురు డైరెక్టర్ల రాజీనామా
- రుణాల చెల్లింపునపై ఒత్తిడి
- మరోవైపు ఉద్యోగులపై వేటు



న్యూఢిల్లీ: ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు గడ్డుకాలం మొదలయ్యింది. ఆ సంస్థకు ముగ్గురు డైరెక్టర్లు రాజీనామా చేశారు. అదే విధంగా ఆర్థిక ఫలితాలను వెల్లడించడంలో విఫలం కావడంతో ఆ సంస్థ చట్టబద్ధంగా నియమించుకున్న డెలాయిట్ హాస్కిన్స్ అండ్ సెల్స్ కూడా తప్పుకుంది. కంపెనీని నిర్వహించే విషయంలో బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్‌తో ఏడాదిగా కొనసాగుతున్న విభేదాలే రాజీనామాకు కారణమని సమాచారం. కాగా.. బైజూస్ మాతృసంస్థ అయినా థింక్ అండ్ లెర్న్ ప్రయివేటు లిమిటెడ్ బోర్డు సభ్యులకు డెలాయిట్ ఓ లేఖ రాసిందని బిజినెస్ స్టాండర్డ్ ఓ కథనం ప్రచురించింది. "2022 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి కంపెనీ ఆర్థిక నివేదికలు చాలా ఆలస్యం అయ్యాయి. దీని పరిష్కారానికి మాకు ఎలాంటి సమాచారం అందడం లేదు. ఆడిట్ నివేదిక సవరణలు, ఆర్థిక నివేదికల యొక్క ఆడిట్ సంసిద్ధత స్థితి, ప్రాథమిక పుస్తకాలు, రికార్డులు ఇవ్వకపోవడంతో మేము ఆడిట్‌ను ప్రారంభించలేకపోయాము." అని డెలాయిట్ తెలిపింది. ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఆడిట్‌ను ప్లాన్ చేయడం, డిజైన్ చేయడం, నిర్వహించడం, పూర్తి చేయడం వంటి వాటి సామర్థ్యంపై ఈ ఆలస్యం తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని ఆ సంస్థ లేఖలో పేర్కొంది. పై అంశాలను దృష్టిలో పెట్టుకుని మేము బైజూస్ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్‌గా తాము తక్షణమే రాజీనామా చేస్తున్నామని వెల్లడించింది. 2020 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు డెలాయిట్ ఆడిటర్‌గా నియమించబడింది. కాగా మరోవైపు 2021-22 నుంచి వచ్చే ఐదేళ్ల వరకు తమ సంస్థ కొత్తగా బిడిఒ (ఎంఎస్‌కెఎ అండ్ అసోసియేట్స్) చట్టబద్ధ ఆడిటర్‌గా నియమించుకున్నట్లు బైజూస్ ప్రకటించడం విశేషం.

డెలాయిట్ రాజీనామాతో పాటు, బైజూస్ బోర్డు సభ్యులు ముగ్గురు కూడా కంపెనీకి రాజీనామా చేశారు. వీరిలో సీక్వోయ్ క్యాపిటల్‌కు చెందిన జివి రవిశంకర్, చాన్ జుకర్‌బర్గ్ ఇనిషియేటివ్‌కు చెందిన వివియన్ వు, ప్రోసస్‌కు చెందిన రస్సెల్ డ్రీసెన్‌స్టాక్ ఉన్నారు. వీరి రాజీనామాకు కంపెనీ ఇంకా ఆమోదం తెలపలేదని సమాచారం. దీనిపై అటు బైజూస్ గానీ... రాజీనామా చేసిన వ్యక్తులు గానీ అధికారికంగా స్పందించలేదు. తాజా రాజీనామాలు వాస్తవమైతే బైజూస్‌ను మరింత ఒత్తిడిలోకి నెట్టనున్నాయి. 1.2 బిలియన్ డాలర్ల రుణాన్ని (టిఎల్‌బి) త్వరితగతిన చెల్లించాలంటూ ఒత్తిడి తెస్తోందన్న ఆరోపణలతో ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ రెడ్‌వుడ్‌పై బైజూస్ ఇప్పటికే అమెరికాలోని న్యూయార్క్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అమెరికాలో న్యాయపోరటం చేస్తున్న తరుణంలో ఆడిటర్లు, డైరెక్టర్ల రాజీనామా ఆ సంస్థను మరింత ఆందోళనకు గురి చేయనుంది. మరోవైపు వ్యయాలు తగ్గించుకోవాలనే ఉద్దేశ్యంతో ఇటీవల బైజూస్ 1,000 మంది ఉద్యోగులను తొలగించడం గమనార్హం.

భారత వృద్ధి 6.3 శాతంగా ఫిచ్ అంచనా

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో భారత వృద్ధి రేటు 6.3 శాతంగా ఉండొచ్చని రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ అంచనా వేసింది. ఇంతక్రితం వేసిన 6 శాతం అంచనాను సవరించింది. 2023 మార్చితో ముగిసిన తొలి త్రైమాసికంలో మెరుగైన వృద్ధి, స్వల్పకాలంలో వృద్ధికి మెరుగైన అవకాశాలు ఉండటంతో జిడిపి అంచనాలను పెంచినట్లు పేర్కొంది. గడిచిన 2022-23లో 7.2 శాతం వృద్ధి నమోదయిన విషయం తెలిసిందే. 2021-22లోనూ 9.1 శాతం పెరుగుదల చోటు చేసుకోగా.. ఆ రెండేళ్లతో పోల్చితే ఈ ఏడాది తగ్గనుంది.

పరిమ్యాచ్ స్పోర్ట్స్ ప్రచారకర్తగా శివమ్ దూబే



హైదరాబాద్: స్పోర్ట్స్‌వేర్ బ్రాండ్, పరిమ్యాచ్ స్పోర్ట్స్ తమ కంపెనీకి కొత్త బ్రాండ్ అంబాసీడర్‌గా ప్రముఖ క్రికెటర్ శివమ్ దూబేను నియ మించుకున్నట్లు ప్రకటించింది. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ ప్రతినిధులతో పాటు శివమ్ పాల్గొని మాట్లాడారు. పరిమ్యాచ్ స్పోర్ట్స్ దుస్తులు చాలా ఆసక్తిగా, స్టైలిష్‌గా ఉన్నా యన్నారు. మంచి స్టైల్‌ను మెచ్చుకునే వ్యక్తిగా తాను వీటిని విపరీతంగా అభిమానిస్తున్నానని పేర్కొన్నారు.

అత్యంత ప్రభావశీల కంపెనీల్లో మీషో



హైదరాబాద్: 'టైమ్ 100 అత్యంత ప్రభావశీల కంపెనీలు 2023' జాబితాలో మూడు దేశీయ కంపెనీలు ప్రతిష్టాత్మక సంస్థలు చోటు దక్కించుకున్నాయి. అందులో మీషో ఒక్కటి ఉంది. అంతర్జాతీయంగా స్కిమ్స్, ఎన్‌విడియా, స్పేస్ ఎక్స్, ఆపిల్, ఓపెన్‌ఎఐ వంటి దిగ్గజ కంపెనీల సరసన తాము నిలిచినట్లు మీషో తెలిపింది. "ప్రపంచంలోని 100 అత్యంత ప్రభావవంతమైన కంపెనీలలో ఒకటిగా టైమ్ ద్వారా గుర్తించబడినందుకు మేము గర్వపడుతున్నాము. ఇది మొత్తం దేశానికి గర్వకారణం. ఇది జట్టు మొత్తం కృషి, సంకల్పం. మా సాధికారతను కొనసాగిస్తాము." అని మీషో వ్యవస్థాపకుడు విదిత్ ఆత్రే పేర్కొన్నారు.

మాటర్ ఎరాకు 40వేల ప్రీ బుకింగ్స్

న్యూఢిల్లీ : దేశంలోనే తొలి గేర్డ్ విద్యుత్ మోటార్ బైక్ మాటర్ ఎరాకు ఇప్పటి వరకు 40,000 ప్రీ బుకింగ్స్ వచ్చినట్లు తెలిపింది. దీన్ని ఆవిష్కరించిన నెల రోజుల్లోనే విశేష స్పందన వచ్చిందని పేర్కొంది. మాటర్.ఇన్ సహా ఫ్లిప్‌కార్ట్‌లో ప్రీ బుకింగ్స్ స్వీకరణ కొనసాగుతున్నట్లు వెల్లడించింది.

141 మంది ఇన్‌స్పెక్టర్లకు డీఎస్పీలుగా పదోన్నతులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని పోలీసు శాఖలోని 141 మంది ఇన్‌స్పెక్టర్లకు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లుగా పదోన్నతులు ఇచ్చినట్టు రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ గురువారం తెలిపారు. విధి నిర్వహణలో వీరు చూపించిన ప్రతిభా సామర్థ్యాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతి మేరకు ఈ పదోన్నతులు ఇచ్చామని ఆయన చెప్పారు. ఇటీవలనే దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మరో 175 మంది ఏఎస్పైలకు సబ్-ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులిచ్చామని ఆయన తెలిపారు.

ఆదీశ్వర్ నుంచి రెండు సూపర్ బైక్ లు విడుదల

నవతెలంగాణ-హైదరాబాద్ : ఆదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (AARI), ఇండియన్ సూపర్‌బైక్ పరిశ్రమలో ప్రముఖ తయారీదారు, ఇటీవలే రెండు నియో-రెట్రో మోటర్‌సైకిళ్లను ఎంట్రీ-లెవల్ ప్రీమియం సెగ్మెంట్‌కు అందించడానికి విడుదల చేసింది. వీటిలో Uber Cool SR 250 మరియు 98కి పైగా దేశాలలో ప్రాచుర్యం పొందిన హంగేరియన్ దిగ్గజం KEEWAY నుండి అన్‌ప్రెటెన్షియస్ SR 125 ఉన్నాయి. మోటర్‌సైకిళ్ల పాత పాఠశాల రోజులకు బలమైన జ్ఞాపికలుగా కనిపిస్తాయి, ఆధునిక పనితీరు మరియు విశ్వసనీయతపై రాజీ పడకుండా కస్టమర్‌లు 80 మరియు 90ల నాటి నాస్టాల్జిక్ అనుభవాన్ని ఆస్వాదించడానికి వీలు కల్పిస్తుంది. Keeway SR 125 ఇప్పటికే విక్రయంలో ఉండగా, Keeway SR 250 యొక్క డెలివరీలు జూన్ 17 నుండి ప్రారంభమవుతాయి. ఆదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా కూడా 2023 చివరి నాటికి రెండు నియో-రెట్రో రైడ్‌లను స్థానికీకరించాలని యోచిస్తోంది. SR 250 SR125 లకు లభించిన అద్భుతమైన స్పందన ఫలితంగా స్థానికీకరణ వైపు దృష్టి సారించింది. కీవే SR 250 యొక్క మొదటి ఐదు వందల డెలివరీలకు లక్కీ డ్రాను AARI ప్రకటించింది, ఇందులో ఐదుగురు లక్కీ కస్టమర్‌లు ఎక్స్-షోరూమ్ ధరపై 100% క్యాష్‌బ్యాక్ పొందుతారు.

మోడీ గురించి వినలేదు



కుండబద్దలు కొట్టిన 40% అమెరికన్లు

ఆయనపై విశ్వాసం లేదన్న 37% మంది

వాషింగ్టన్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనకు మీడియాలో విశేష ప్రాచుర్యం కల్పిస్తున్నా.. మోడీ గురించి తాము ఎప్పుడూ వినలేదని అమెరికా ప్రజలు గణనీయమైన సంఖ్యలో తెగేసి చెప్పారు. వాషింగ్టన్ డీసీకి చెందిన ప్యూ రిసెర్చ్ సెంటర్ నిర్వహించిన సర్వే ప్రకారం అమెరికాలోని 40% ప్రజలు తాము మోడీ గురించి ఎప్పుడూ వినలేదని స్పష్టం చేశారు. 35% మంది తమకు జర్మనీ ఛాన్సలర్ ఒలఫ్ హోల్జ్ గురించి తెలియదని, 26% మంది ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తెలియదని, 24% మంది ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ తెలియదని తెలిపారు. అయితే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ గురించి మాత్రం అమెరికా ప్రజలకు బాగానే తెలుసు. సర్వే నివేదికను బుధవారం విడుదల చేశారు. మార్చి 20-26 తేదీల మధ్య 3,576 మంది అమెరికా పౌరులను సర్వే చేసి నివేదికను రూపొందించారు.

సర్వే నివేదిక ప్రకారం... 30 సంవత్సరాల లోపు వయసు కలిగిన అమెరికా యువతలో 59% మందికి మోడీ గురించి ఏ మాత్రం తెలియదు. మోడీ గురించి తెలిసిన వారు సైతం ఆయనపై నమ్మకం లేదని స్పష్టం చేయడం గమనార్హం. అంతర్జాతీయ వ్యవహారాలలో సరైన నిర్ణయాలు తీసుకోవడంలో మోడీ సామర్థ్యంపై తమకు కొద్దిగా మాత్రమే నమ్మకం ఉందని లేదా అసలు లేదని 37% మంది తెలిపారు. 21% మంది మాత్రం తమకు ఈ విషయంలో ఆయనపై నమ్మకం ఉందని చెప్పారు. రెండు శాతం మంది మాత్రం తమకు తెలియదని చెప్పడమో లేదా సమాధానమిచ్చేందుకు నిరాకరించడమో జరిగింది. అమెరికన్లలో 65 సంవత్సరాల పైబడిన వారిలో చాలా మంది తమకు మోడీ గురించి తెలుసునని అన్నారు. వీరిలో 28% మంది మాత్రం తమకు ఆయన గురించి తెలియదని చెప్పారు. ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే మోడీ గురించి తమకు తెలియదని చెప్పిన అమెరికా పౌరులలో 51% మంది మాత్రం మన దేశం విషయంలో సానుకూలత వ్యక్తం చేశారు. సర్వేలో పాల్గొన్న అమెరికన్లలో 64% మంది అంతర్జాతీయంగా భారత్ ప్రభావంలో ఎలాంటి మార్పు రాలేదని తెలిపారు. 23% మంది భారత్ ప్రభావం పెరిగిందని చెప్పగా 11% మంది తగ్గిందని అన్నారు. భారత్ ప్రభావం పెరుగుతోందని చెప్పిన వారిలో మహిళల కంటే పురుషులే ఎక్కువగా ఉన్నారు.

సింగరేణిలో రూ.55 లక్షల ఉచిత ప్రమాద బీమా

యూనియన్ బ్యాంక్‌తో ఒప్పందం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాలరీస్ సంస్థలో సూపర్ శాలరీ అకౌంటు ఉన్న గల కార్మికులందరికీ రూ.55 లక్షల ఉచిత ప్రమాద బీమా వర్తించేలా ఆ సంస్థ యూనియన్ బ్యాంక్‌తో ఒప్పందం చేసుకుంది. ఉద్యోగి పదవీ విరమణ తర్వాత కూడా ఈ బీమా వర్తిస్తుంది. రూ.315 సాధారణ ఇన్సూరెన్స్ కడితే మరో రూ.30 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని ఆ సంస్థ డైరెక్టర్ (ఫైనాన్స్ అండ్ పర్సనల్) ఎన్ బలరామ్ తెలిపారు. అలాగే గహ నిర్మాణం, విద్యా రుణాల్లోనూ రాయితీలు, ఉచిత చెక్‌బుక్, అపరిమిత ఏటీఎం సేవలు లభిస్తాయని వివరించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ కారే భాస్కరరావుతో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. యూనియన్ బ్యాంకు ఖాతాలు ఉన్న 11,182 మంది సింగరేణి కార్మికుల ఖాతాలను ఎటువంటి అదనపు చెల్లింపులు లేకుండా సూపర్ శాలరీ అకౌంట్లుగా మార్చాలని నిర్ణయించారు. దీనివల్ల ప్రతి కార్మికునికి ఉచితంగా రూ.55 లక్షల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందన్నారు. నెలకు రూ.25 వేల నుంచి రూ.75 వేలు స్థూల జీతం పొందుతున్న ఉద్యోగులకు ఈ సౌకర్యం వర్తిస్తుంది. సూపర్ శాలరీ అకౌంటు ఉన్నందుకు రూ.40 లక్షల ఇన్సూరెన్స్ పథకం, రూ.5 లక్షల బ్యాంక్ ఇన్సూరెన్స్, ఏటీఎం రూపే కార్డు ఇన్సూరెన్స్ ద్వారా రూ. 10 లక్షలు... మొత్తం రూ.55 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని వివరించారు. ఉద్యోగి రూ.315 సాధారణ ప్రమాద ఇన్సూరెన్స్ స్కీమ్ కింద వార్షిక ప్రీమియం చెల్లిస్తే, ఆ పథకం కింద అదనంగా రూ.30 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంది. ఇటీవల మృతి చెందిన సింగరేణి కార్మికుల కుటుంబాలకు ఈ రెండు పథకాల కింద గరిష్టంగా రూ.78 లక్షలు చెల్లించినట్టు ఆయన తెలిపారు. ఈ స్కీం పదవీ విరమణ చేశాక 70 ఏండ్ల వయసు వచ్చే వరకు అమల్లో ఉంటుందన్నారు. కార్మికుల ప్రయోజనాలకు తమ సంస్థ తొలి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ (వెల్ఫేర్ అండ్ రిక్రూట్‌మెంట్) కె. బసవయ్య, డైరెక్టర్ (పర్సనల్) ప్రకాశ్‌రావు, మేనేజర్ ముకుంద సత్యనారాయణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ పి. కష్టన్, రీజనల్ హెడ్ డీ అపర్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో ముగిసిన ఈడీ సోదాలు

- మల్లారెడ్డి మెడికల్ కాలేజీకి చెందిన రూ.4.39 కోట్లు సీజ్
- పీజీ సీట్లను విక్రయించి కోట్లాది రూపాయలను ఆర్జించినట్టుగా ఆధారాలు సేకరించిన అధికారులు
- దర్యాప్తు కొనసాగుతున్నట్టు వెల్లడించిన ఈడీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో పీజీ మెడికల్ కాలేజీ సీట్లను బ్లాక్ చేసి అమ్ముకున్న స్కామ్‌లో కోట్లాది రూపాయల అక్రమాలు చోటు చేసుకున్నట్టు ఈడీ అధికారుల సోదాల్లో తేలింది. అదే సమయంలో మల్లారెడ్డి మెడికల్ అండ్ సైన్స్ కాలేజీకి చెందిన రూ. 4.39 కోట్లను ఈడీ అధికారులు సీజ్ చేశారు. ఈ స్కాంకు సంబంధించి రాష్ట్రంలోని కొన్ని ప్రయివేటు మెడికల్ కాలేజీలకు చెందిన 16 ప్రాంతాల్లో సోదాలను నిర్వహించినట్టు ఈడీ అధికారులు గురువారం వెల్లడించారు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని కొన్ని ప్రయివేటు మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్లను అక్రమంగా బ్లాక్ చేసి కోట్ల రూపాయలలో యాజమాన్యాలు అమ్ముకున్నట్టు 2023లో వరంగల్‌లోని మట్వాడా పోలీసు స్టేషన్‌లో కాళోజీ నారాయణ రావు మెడికల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఫిర్యాదు చేశారు. అంతేగాక, వారి స్వంత విచారణలో మల్లారెడ్డి మెడికల్ కాలేజీతో పాటు ఐదు ప్రయివేటు మెడికల్ కాలేజీలలో పీజీ మెడికల్ సీట్లను ఒక కోటి నుంచి 2 కోట్ల రూపాయలకు విద్యార్థులకు అమ్ముకున్నట్టు తేల్చారు. దీని ద్వారా సదరు కాలేజీల యాజమాన్యాలు మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు నిర్ధారణకు వచ్చి ఈడీ అధికారులు రంగంలోకి దిగి దర్యాప్తును చేపట్టారు. ఈ మేరకు బుధవారం రాష్ట్రంలోని తొమ్మిది ప్రయివేటు మెడికల్ కాలేజీలలో ఆకస్మిక సోదాలను నిర్వహించారు. ముఖ్యంగా, పీజీ మెడికల్ సీట్లను విద్యార్థులకు కేటాయింపులలో యాజమాన్యాలు పలు అక్రమాలకు పాల్పడినట్టు ఈడీ అధికారులకు కొన్ని ఆధారాలు దొరికాయి.

ముఖ్యంగా, పీజీ సీట్ల కోసం నిర్వహించే పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులను కాదని కొన్ని సీట్లను బ్లాక్ చేసి వాటిని మేనేజ్‌మెంట్ కోటాలో విద్యార్థులకు కేటాయించటానికి కాళోజీ మెడికల్ యూనివర్సిటీ నుంచి అనుమతులున్నాయంటూ తప్పుడు పత్రాలు సృష్టించి సీట్లను అమ్ముకున్నారని ఈడీ అధికారుల దర్యాప్తులో వెలుగు చూసింది. అంతేగాక, ఈ సీట్లను ఖరీదు చేసిన విద్యార్థులు సకాలంలో ఫీజులు చెల్లించలేదంటూ వాటిపై జరిమానాలు విధించి వసూలు చేసినట్టు ఈడీ అధికారుల దృష్టికి వచ్చింది. మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో సోదాల సందర్భంగా రూ.1.40 కోట్ల మేరకు లెక్క పత్రాలు లేని డబ్బులు ఈడీ అధికారులకు లభించాయి. అలాగే, ఈ కాలేజీకి చెందిన బ్యాంకు ఖాతాలో రూ.2.89 కోట్లను కూడా ఈడీ అధికారులు సీజ్ చేశారు. అలాగే, ఇతర కాలేజీలకు సంబంధించిన పీజీ మెడికల్ సీట్ల కేటాయింపులు, మేనేజ్‌మెంట్ కోటాలోని సీట్ల విక్రయాలకు సంబంధించి వేల కోట్లలోనే వ్యవహారాలు సాగినట్టు ఈడీ అధికారుల దృష్టికి వచ్చింది. వీటికి సంబంధించిన డాక్యుమెంట్లు, బ్యాంకు ఖాతాల పత్రాలు, కంప్యూటర్ హార్డ్ డిస్కులను సీజ్ చేసినట్టు ఈడీ అధికారులు తెలిపారు. ముఖ్యంగా, ఈ వ్యవహారాల్లో మనీలాండరింగ్ చోటు చేసుకున్నదనీ, ఆ కోణంలో దర్యాప్తును సాగిస్తున్నామని చెప్పారు.

ప్రిలిమ్స్ పరీక్ష రద్దు పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

- బయోమెట్రిక్ విధానాన్ని ఎందుకు అమలు చేయలేదని ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీఎస్‌పీఎస్‌సీ ఈ నెల 11న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరైన అభ్యర్థులకు బయోమెట్రిక్ ఎందుకు తీసుకోలేదని టీఎస్‌పీఎస్‌సీని హైకోర్టు ప్రశ్నించింది. బయోమెట్రిక్ నిర్వహిస్తే ఖర్చు అవుతుందంటూ టీఎస్‌పీఎస్‌సీ చెప్పిన జవాబుతో విబేధించింది. బయోమెట్రిక్ తీసుకోకపోవటంతో అక్రమాలకు తెర లేచే ప్రమాదం ఉంటుందనే సందేహాన్ని వ్యక్తం చేసింది. ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలనీ, ఈమేరకు టీఎస్‌పీఎస్‌సీని ఆదేశించాలంటూ గ్రూప్-1 అభ్యర్థులు బి.ప్రశాంత్, బండి ప్రశాంత్, జి.హరికృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం జస్టిస్ మాధవీదేవి విచారించారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ తరుపు న్యాయవాది కోరారు. పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోలేదనే విషయాన్ని కోర్టు దృష్టికి తెచ్చారు.

అభ్యర్థులకు ఇచ్చిన ఓఎంఆర్ షీట్‌లో హాల్‌టిక్కెట్ నెంబర్ లేదన్నారు. ఆ నెంబరు లేకుండా ఇచ్చిన ఓఎంఆర్ షీట్ ఎవరికి ఏది ఇచ్చారో గుర్తించడం కష్టమని చెప్పారు. ఇవి తారుమారు చేసే వీలుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ నోటిఫికేషన్ ప్రకారం జరగలేదని చెప్పారు. నోటిఫికేషన్ ప్రకారం పరీక్ష నిర్వహణ సక్రమంగా లేదు కాబట్టి పరీక్షను రద్దు చేసి నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్లుగా తిరిగి పరీక్షను నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తే కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని టీఎస్‌పీఎస్‌సీ తరుపు న్యాయవాది ఈ సందర్భంగా చెప్పారు. హాల్‌టికెట్‌లో వివరాలు ఉన్నాయని తెలిపారు. ఇన్విజిలేటర్ వద్ద పూర్తి వివరాలు ఉన్నాయనీ, అక్రమాలకు ఆస్కారం లేకుండానే పరీక్ష నిర్వహణ జరిగిందన్నారు.

ఈ క్రమంలో ఖర్చు అవుతుందని బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను జులై నెలకు వాయిదా వేసింది.

కోర్టు ఆవరణలో బోర్డుపై నోటీసు

భూమి తమదేనని పేర్కొంటూ మారెడ్‌పల్లి తహశీల్దార్ సివిల్ కోర్టు ప్రాంగణంలో బోర్డు ఏర్పాటు చేయటంపై విచారణ చేపట్టిన హైకోర్టు రెవెన్యూ అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈసారి కౌంటర్ దాఖలు చేయకపోతే సీఎస్, ఇతర అధికారులను విచారణకు పిలుస్తామని హెచ్చరించింది. కోర్టు ఆవరణలో బోర్డు ఏర్పాటు చేశారనే సివిల్ కోర్టు జడ్జి రిపోర్టును రిట్‌గా పరిగణించిన హైకోర్టు సీజే బెంచ్ గురువారం విచారణ జరిపింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

హైపర్ లోకల్ సర్వీస్ను ప్రారంభించేందుకు సిద్ధంగా సెల్సియస్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కోల్డ్ చైన్ మార్కెట్ ప్లేస్ స్టార్టప్ అయిన సెల్సియస్ లాజిస్టిక్స్ తన చివరి మైలు పరిష్కారంలో భాగంగా హైదరాబాద్ లో ఫుడ్ అండ్ ఫార్మా ఆర్డర్ల కోసం హైపర్ లోకల్ టెంపరేచర్ కంట్రోల్డ్ డెలివరీ సేవలను ప్రారంభించబోతున్నట్లు ఇటీవల ప్రకటించింది. ఈసందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ స్వరూప్ బోస్ మాట్లాడుతూ.... సెల్సియస్ విజన్, మిషన్పై వారి అచంచలమైన మద్దతు, విశ్వాసం చూపిన తమ పెట్టు బడిదారులకు తాము కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో కేవలం 5మంది ఉద్యోగులతో కార్యకలపాలను ప్రారంభించిన తాము, 125 మంది అంకితమైన ఉద్యోగుల బృందం, దేశవ్యాప్తంగా 350కి పైగా నగరాల్లో కార్యకలాపాలు కలిగి ఉన్న తాము కోల్డ్ సప్లై చైన్ పరిశ్రమలో అగ్రగామిగా మారామన్నారు. హైదరాబాద్లో చివరి-మైల్ డెలివరీలు, హైపర్ లోకల్ కోల్డ్- చైన్ రవాణా నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి తాము ఇటీవల స్మార్ట్ సొల్యూషన్లను ప్రారంభించామన్నారు. మరిన్ని నిధులను సేకరించడం ద్వారా తాము తమ కార్యకలాపాలను మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

తండ్రులను గౌరవిస్తున్న హిమాలయా బేబికేర్

నవతెలంగాణ-హైదరాబాద్ : శిశు సంరక్షణ, శ్రేయస్సు విభాగంలో ప్ర సిద్ధి చెందిన బ్రాండ్ హిమాలయ బేబీకేర్, విలువైన పితృత్వానికి మద్దతు ఇస్తూ వేడుక చేసుకోవలసి ప్రాముఖ్యతకు పెద్ద పీట వేసే లక్ష్యంతో హృదయాన్ని కదిలించే క్యాంపెయిన్ను ప్రారంభించింది. ఈసందర్భంగా హిమాలయా వెల్నెస్ కంపెనీ బేబీకేర్ బిజినెస్ హెడ్ ఎస్.వి.చక్రవర్తి మాట్లాడుతూ... ఈ క్యాంపెయిన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తండ్రులు చేసిన అంకితభావం, త్యాగాలను గౌరవించేందుక ు స్మరించుకునేందుకు తాము ఒక అవకాశాన్ని తీసుకుంటామన్నారు. మనం పెరిగేకొద్దీ, మనం తరచూ విడిపోతామన్నారు. వివిధ కారణాలతో మన తండ్రుల నుంచే మనం వచ్చాము కనుక, ఆటోగ్రాఫ్ అనే తమ క్యాంపెయిన్ ద్వారా తాము తండ్రి, అతని పిల్లల మధ్య ప్రేమను పునరుజ్జీవింపజేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ప్రతిఒక్కరూ తమ తండ్రులకు తమ ప్రేమ, కృతజ్ఞతలు తెలియజేయమని ప్రోత్సహించామన్నారు.

లయన్స్ గేట్ ప్లేలో జూన్ 23న జాన్ విక్ : చాప్టర్ 4

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రతి గొప్ప స్నేహానికి చక్కని ప్రారంభం ఉంటుంది. అద్భుతమైన నటుడు, దివంగత లాన్స్ రెడిక్, ప్రముఖ నటుడు ఇయన్ మెకేన్ల విషయంలోనూ అటువంటిదే జరిగింది. వారిద్దరూ మొదటిసారి ముఖాముఖి అయినప్పటి నుంచి, అది ఎంత నవ్వులాట సందర్భమైనా, వారి స్నేహం అనివార్యంగా అనిపించినా, అది చిరస్మరణీయమైనదని చెప్పవచ్చు. జాన్ విక్: చాప్టర్ 4 జూన్ 23న ప్రత్యేకంగా లయన్స్‌గేట్ ప్లేలో డిజిటల్ ప్రీమియర్ కోసం సిద్ధమవుతోంది. ఈసందర్భంగా తన స్నేహం, ఇయన్ మెషేన్తో కలిసి పనిచేయడం గురించి లాన్స్ రెడిక్ మాట్లాడుతూ... ఇది తలచుకున్నప్పుడు చాలా నవ్వు వస్తుందన్నారు. ఎందుకంటే తాను ఇయన్ను మొదటిసారి కలుసుకున్నప్పుడు జాన్ విక్: చాప్టర్ 2 చివరి సన్నివేశం జరుగుతోందన్నారు. ఆయన అభిమానినే అయినప్పటికీ, అతన్ని ఇంతకు ముందు ఎప్పుడూ భేటీ కాలేదన్నారు. వాస్తవానికి తాను ఇయాన్ ను మొదటిసారి కలిసినప్పుడు తాను చాలా విచిత్రంగా ఉన్నానన్నారు. ఎందుకంటే తాను ఒక రకమైన బిడియంతో ఉన్నానన్నారు. ఆయన కేవలం హేమ్యాన్ ఎలా ఉన్నావు అని అడిగితే తాను ఊ బాగున్నాను అని మాత్రమే అని చెప్పానన్నారు. అప్పుడు ఆయన నీకు ఏమైంది. అంతా ఓకే కదా ? (నవ్వుతూ) అడిగారు. ఆ తర్వాత మేమిద్దరం నిజంగా స్నేహితులం అయ్యామని తెలిపారు.

ప్రపంచ గమనం

బ్రిక్స్‌లో చేరేందుకు ఫ్రాన్స్ ఆసక్తి



జోహాన్నెస్‌బర్గ్ : దక్షిణాఫ్రికాలో ఆగస్టులో జరగనున్న బ్రిక్స్ దేశాల సదస్సుకు తమను ఆహ్వానించాలని కోరినట్టు ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి కాథరైన్ కొలోన్నా ప్రకటించారు. ఫ్రాన్స్‌కు ఆహ్వానం అందితే అది బ్రిక్స్ సదస్సుకు హాజరవుతున్న మొట్ట మొదటి జి-7 దేశం అవుతుంది. బ్రిక్స్ సదస్సులో ఒక పరిశీలకుడిగా హాజరయ్యేందుకు ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుల్ మక్రాన్ ఆసక్తి చూపుతున్నారని తాను దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి తెలిపినట్టు కొలోన్నా తెలిపారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలతో స్థాపించిన బ్రిక్స్ దేశాల 15వ సదస్సు జోహాన్నెస్‌బర్గ్‌లో ఆగస్టు 22 నుంచి 24వరకు జరగనుంది. ఈ మధ్యకాలంలో ఫ్రాన్స్‌కు బ్రిక్స్ సభ్య దేశమైన రష్యాతో సంబంధాలు క్షీణించాయి. ఆఫ్రికాలో ఫ్రాన్స్ పలుకుబడి క్షీణించటానికి రష్యా దష్ప్రచారమే కారణమని ఫ్రాన్స్ భావిస్తోంది. ఒకవైపు ఉక్రెయిన్‌కు భారీ ఆయుధాలను సరఫరా చేస్తూ, మరోవైపు ఉక్రెయిన్ యుద్ధ విరమణకు మధ్యవర్తి పాత్రను పోషించటానికి మక్రాన్ సంసిద్ధతను తెలిపారు. అయితే మక్రాన్ మద్దతిస్తున్న ఉక్రెయిన్ శాంతి ప్రణాళికను రష్యా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. బ్రిక్స్ సదస్సులో ఫ్రాన్స్ పాల్గొనటం ఆసక్తికర పరి ణామమని, అది ప్రపంచంలో బ్రిక్స్ విస్తరణను పెంచుతుందని దక్షిణాఫ్రికా విదేశాంగమంత్రి పన్డోర్ వ్యాఖ్యానించారు. అయితే ఫ్రాన్స్ కోరికను మన్నించటం బ్రిక్స్ వర్తమాన అధ్యక్షుడిగావున్న దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా నిర్ణయంపైన ఆధారపడి వుంటుందని ఆమె అన్నారు.

క్యూబాలో మిలిటరీ బేస్ ఏర్పాటు

- ఒప్పందానికి చేరువలో చైనా, క్యూబా



క్యూబాలో మిలిటరీ ట్రైనింగ్ బేస్ నిర్మాణంకోసం బీజింగ్, క్యూబాల మధ్య చర్చలు జరుగుతున్నాయని కొందరు మాజీ అమెరికా అధికారులు ఇచ్చిన సమాచారం ఆధారంగా వాల్ స్ట్రీట్ జర్నల్ మంగళవారం ఓ వార్తను ప్రచురించింది. క్యూబా ఉత్తర తీరంలో ఒక సైనిక కేంద్రాన్ని స్థాపించటం కోసం జరుగుతున్న చర్చలు తుది దశకు చేరుకున్నాయనటానికి అమెరికా ఇంటిలిజెన్స్ సమాచారం ఆధారమని వాల్ స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. "ప్రాజెక్ట్ 141" పేరుతో చైనీస్ మిలిటరీ ప్రపంచ వ్యాప్తంగా సైనిక స్థావరాలను ఏర్పరచుకునే ప్రయత్నంలో భాగమే ఈ మిలిటరీ బేస్ అని సదరు అమెరికన్ అధికారులు చెప్పినట్టు ఆ పత్రిక రాసింది. ఈ మిలిటరీ స్థావ రాన్ని సైనికులు శాశ్వతంగా నివాసముండటానికి, అమెరికాకు చెందిన ఇంటెల్లిజెన్స్ సమాచారాన్ని గ్రహించటానికి ఉపయోగిస్తారని భావిస్తున్నారు.

అమెరికా, చైనా సంబంధాల్లో ఏర్పడిన స్తబ్దతపై చర్చించేందుకు అమెరికా విదేశాంగ కార్యదర్శి, అథోనీ బ్లింకెన్ చైనాను సందర్శించిన తరువాత వాల్ స్ట్రీట్ జర్నల్ ఈ కథనాన్ని ప్రచురించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శిని చైనా అధ్యక్షుడు క్జి జిన్పింగ్ స్వయంగా ఆహ్వానించి కలుసుకోవటం జరిగింది. క్యూబాలో చైనా 'గూఢచార స్థావరం" ఉందని ఈ నెల మొదట్లో ఇదే పత్రిక రాయటం జరిగింది. ఈ రిపోర్ట్ ను దురుద్దేశపూర్వకంగా కల్పించిన కట్టుకథ అని క్యూబా ప్రకటించింది. ఇతర దేశాలలో "నీడలను వేటాడంలో అమెరికా నిష్ణాతురాలు" అని చైనా పేర్కొంది. గత 60 ఏండ్లలో క్యూబాను దిగ్బంధించటమేకాక క్యూబాకు సమీపంలో గ్వాటనమో బేలో సొంత సైనిక స్థావరాన్ని అమెరికా ఏర్పరచుకున్న విషయాన్ని చైనా గుర్తుచేసింది.

50 వేల సభ్యుల మైలురాయిని అధిగమించిన బీఎన్ఐ

హైదరాబాదు: ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెటింగ్ సంస్థ బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) దేశంలో 50 వేల మంది సభ్యులను అధిగమించింది. దేశవ్యాప్తంగా టైర్ 3, 4 నగరాల్లో చిన్న వ్యాపారాలను శక్తివంతంచేసేలా బీఎన్ఐ అద్భుతమైన చొరవతో పాటు.. ముఖ్యమైన ఈ మైలురాయిని అధిగమించింది. ఈ నేపథ్యంలో బీఎన్ఐ వ్యవస్థాపకులు, చీఫ్ విజన్ ఆఫీసర్ డాక్టర్ ఇవాన్ మిస్నర్ భారత్‌ను సందర్శించారు.

ప్రపంచ మహమ్మారి సవాళ్ళను ఎదుర్కొంటున్న సమయంలోనూ బీఎన్ఐ భారతదేశంలో అసాధారణ వద్ధి కొనసాగినట్టు ఆయన చెప్పారు. 121 నగరాల్లోని 1080 చాప్టర్లలో 50,830 మంది సభ్యులతో బీఎన్ఐ దేశంలో తన ఉనికిని చాటుకున్నది. ఈ సందర్భంగా 'ఆధునిక నెట్‌వర్కింగ్ పితామహుడు' డాక్టర ఇవాన్ మాట్లాడుతూ... 'బిఎన్ఐ మారిన తీరుచూసి నేను గర్విస్తున్నాను. వ్యాపార ప్రపంచం, వ్యక్తిగత జీవితాలపై దీని ప్రభావం కొనసాగుతూనే ఉంది. గివర్స్ గెయిన్ ఫిలాసఫీ ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తుండటంపట్ల నేను గర్వపడుతున్నాను' అన్నారు. 50,000 మంది సభ్యుల మార్కును అధిరోహించినందుకు బీఎన్ఐ ఇండియాను చూసి గర్వపడుతున్నానన్నారు. చిన్న వ్యాపారాల సామర్థ్యాన్ని వెలికితీయడం, సహకారాన్ని ప్రోత్సహించడం ద్వారా, బీఎన్ఐ స్థిరమైన వృద్ధిని ప్రోత్సహించడం మరియు దేశవ్యాప్తంగా అసంఖ్యాక పారిశ్రామికవేత్తల జీవితాలను మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది.

జేఎం ఫైనాన్షియల్ గ్రూప్ హైదరాబాద్ అబ్బాయికి సహాయం చేసిన సన్ స్టోన్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశ వ్యాప్తంగా 35 నగరాల్లోని 50% పైగా సంస్థలలో ఉనికిని కలిగి ఉన్న భారతదేశంలోని ప్రముఖ ఉన్నత విద్యా స్టార్టప్లలో ఒకటైన సన్‌స్టోన్ తన ఎంబీఏ డిగ్రీ పొందటంతో పాటుగా ప్రఖ్యాత కంపెనీలో ప్లేస్మెంట్ పొందాలనే తన కలను సాధించడంలో ఎస్. హరీష్ రాజుకు సహాయపడింది. సెయింట్ జోసెఫ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థి అయిన హరీష్, అత్యంత గౌరవనీయమైన భారతీయ ఆర్థికసేవా సంస్థ జేఎం ఫైనాన్షియల్ గ్రూప్లో మేనేజ్మెంట్ ట్రైనీగా నియమితులయ్యారు. సన్టైన్లో తన అనుభవం గురించి హరీష్ మాట్లాడుతూ... సనోస్ విలువైన శిక్షణ, జ్ఞానాన్ని అందించడం ద్వారా తన కలల ఉద్యోగాన్ని సాధించడంలో తనకు సహాయ పడిందన్నారు. వారందించిన ఎంబీఏ కోర్స్ వర్క్ తన సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్ను మెరుగు పరచడానికి ప్రత్యేకంగా రూపొందించబడిందన్నారు. తన విజయవంతమైన ఉద్యోగ నియామకానికి దారితీసిందన్నారు. సన్న్ కో-ఫౌండర్, సీఓఓ పీయూష్ నంగ్రూ మాట్లాడుతూ... హరీష్ సాధించిన విజయానికి తాము హృదయపూర్వకంగా అభినందిస్తున్నామన్నారు. సనోస్ వద్ద ప్రతి విద్యార్థికి ప్రతిఫలదాయకమైన వృత్తిని నిర్మించుకునే అవకాశాన్ని అందించాలని తాము గట్టిగా విశ్వసిస్తున్నామన్నారు.

దుబాయ్ సమ్మర్ సర్ ప్రైజెస్ 2023 సిద్ధంగా ఉంది

నవతెలంగాణ-హైదరాబాద్: ఫన్, ఎంజాయ్ మెంట్, ఎంటర్టైన్మెంట్ అన్నీ కలిగలిపి ఒకేచోట దొరికే ప్లేస్ దుబాయ్ సమ్మర్ సర్ ప్రైజెస్. అంతర్జాతీయ స్థాయిలో దుబాయ్ సమ్మర్ సర్ ప్రైజెస్ కు ఎంతో పేరుంది. దేశవిదేశాల నుంచి ఈ ఈవెంట్ కు అతిథులు వస్తుంటారు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న దుబాయ్ సమ్మర్ సర్ప్రైజెస్ ఇప్పుడు మరోసారి సిద్ధమైంది. దాదాపు 67 రోజుల పాటు ఈ ఈవెంట్ పర్యాటకులను ఎంటర్ టైన్ చేయనుంది. ఈ ఏడాది డీఎస్ఎస్ 26వ ఎడిషన్. అంటే 26 ఏళ్ల నుంచి ఈ ఈవెంట్ను నిర్వహిస్తున్నారు. ఈ సమ్మర్ సర్ ప్రైజెస్ ను దుబాయ్ ఫెస్టివల్స్, రిటైల్ ఎస్టాబ్లిష్ మెంట్ అందిస్తోంది. జూన్ 29 నుంచి సెప్టెంబర్ 3 వరకు ఈ సమ్మర్ సర్ ప్రైజ్ కొనసాగుతుంది. దీని ద్వారా అక్కడే ఉంటున్న స్థానికులకు, విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు అద్భుతమైన ఎంటర్ టైన్ మెంట్ లభించనుంది. మిమ్మల్ని ఎంతగానో ఎంటర్ టైన్ చేసే కన్సర్టు, ఈవెంట్లు, అద్భుతమైన అనుభూతులను అనుభవాల కోసం సిద్ధంగా ఉండండి. అన్నింటికి మించి ఈద్ అల అదా పండుగ కూడా ఉంది. జీవితాన్ని మార్చే రాఫెల్లు, ఏమాత్రం మిస్ అవ్వలేని రిటైల్ ప్రమోషన్లు, విభిన్నమైన గ్యాస్ట్రోనమీ ఆప్షన్స్, అలాగే వివిధ హెూటళ్లు, కిడ్స్ గో ఉచిత ఆఫర్లు సిద్ధంగా ఉన్నాయి. వీటితోపాటు అద్భుతంగా దుబాయ్ అందించే వేడుకల కోసం ఈ సమ్మర్ లో మీరు సిద్ధం కావాల్సింద